**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 97003 70499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 97003 70499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 15-06-2025 | సంపుటి : 11 | సంచిక : 140 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


## ఏపీ సీఎం చంద్రబాబుతో తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖుల కీలక భేటీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు ) రేపు(ఆదివారం) సాయంత్రం 4 గంటలకు కలవనున్నారు. ఈ సమావేశంలో తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. మొదట ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ని కలిసి మాట్లాడుతారు. ఆ తర్వాత పవన్‌తో పాటు చంద్రబాబు నివాసానికి సినీ పెద్దలు వెళ్లనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారైనా సీఎం చంద్రబాబుని కలిశారా అని సినీ ప్రముఖులను ఇటీవల పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. థియేటర్‌ల బంద్ అంశానికి సంబంధించి పవన్‌కల్యాణ్ సీరియస్ అయ్యారు.ఏపీలో థియేటర్‌ల పరిస్థితి.. సదుపాయాలకు సంబంధించి డీటెయిల్ రిపోర్ట్ ఇవ్వాలని సినిమాటోగ్రఫీశాఖ ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు రంగంలోకి దిగి పలు థియేటర్‌లలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లను సినీ ప్రముఖులు కలవనున్నారు. రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్లయినా ఏపీలో అంతంత మాత్రంగానే సినీ ఇండస్ట్రీ ప్రభావం ఉంటుంది. కనీసం సింగిల్ షెడ్యూల్ సినిమా కూడా ఏపీలో తీయలేని పరిస్థితి ఉండటంతో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రభుత్వం ఏం చెబుతుంది, సినీ ప్రముఖులు ఏమి కోరతారనే అంశంపై ఈ సమావేశంలో చర్చలు జరుగనున్నాయి. చంద్రబాబు సూచన మేరకు సినీ ప్రముఖులకు మంత్రి కందుల దుర్గేష్ ఫోన్ చేసి ఆహ్వానం పలికారు. ఈ భేటీకి మొత్తం 35 నుంచి 40 మంది సినీ ప్రముఖులు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సమావేశం అనంతరం ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లతో మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా భేటీ కానున్నారు.ఈ సమావేశానికి హాజరయ్యే దర్శకులు, నిర్మాతలు, నటులు వీరే..బోయపాటి శ్రీనివాస్,త్రివిక్రమ్ శ్రీనివాస్,రాజమౌళి,నాగ అశ్విన్ ,నిర్మాతలు ,అశ్వినీదత్, దిల్‌రాజు, అల్లు అరవింద్ ,దానయ్య, కేవీ రామారావు, నటీ నటులు ,నందమూరి బాలకృష్ణ, దగ్గుబాటి వెంకటేశ్, మంచు మనోజ్, సుమన్, ఆర్.నారాయణమూర్తి, నాని

## సైప్రస్, కెనడా, క్రొయేషియాలో మోదీ పర్యటన

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారంనాడు మూడు దేశాల పర్యటనకు వెళ్తున్నారు. ఈనెల 15-16 తేదీల్లో సైప్రస్ లో పర్యటిస్తారు. 16-17 తేదీల్లో కెనడాలోని జీ-7 సదస్సులో పాల్గొంటారు. 18న క్రొయేషియా లో పర్యటిస్తారు. కేంద్ర విదేశాంగ శాఖ శనివారంనాడు ఈ వివరాలను వెల్లడించింది.ఎంఈఏ వివరాల ప్రకారం, సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ప్రధానమంత్రి మోదీ ఈనెల 15-16 తేదీల్లో ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. రెండు దశాబ్దాలుగా ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో చర్చల అనంతరం లిమాసోల్‌లో వ్యాపార దిగ్గజాలను ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తారు. రెండు దేశాల మధ్య దౌపాక్షిక సంబంధాల పటిష్టతకు మోదీ పర్యటన దోహదం



కానుంది. అనంతరం కెనడాకు మోదీ బయలుదేరి వెళ్తారు. కెనడా ప్రధాని మార్క్ కార్నే ఆహ్వానం మేరకు జూన్ 16-17 తేదీల్లో జరిగే జీ-7 సదస్సులో మోదీ పాల్గొంటారు. జీ-7 సదస్సులో మోదీ పాల్గొనడం వరుసగా ఇది ఆరోసారి. సదస్సు సందర్భంగా పలు ద్వైపాక్షిక సమావేశాల్లోనూ ప్రధాని పాల్గొంటారు.ప్రధాని తన పర్యటన చివర్లో క్రొయేషియాలో పర్యటిస్తారు. క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ ఆహ్వానం మేరకు జూన్ 18న ఆ దేశంలో అధికారిక పర్యటన జరుపుతారు. క్రొయేషియాలో భారతదేశ ప్రధానమంత్రి ఒకరు పర్యటించనుండటం ఇదే మొదటిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ప్రధాని పర్యటన ఒక మైలురాయి కానుంది. ప్రధాని ప్లెంకోవిక్, అధ్యక్షుడు జోరన్ మిలనోవిక్‌తో మోదీ సమావేశమవుతారు. యూరోపియన్ యూనియన్ భాగస్వాములతో మరింత పటిష్ట బంధాల గురించి చర్చిస్తారు.

## కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంది

### పురపాలక శాఖ మంత్రి వర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ

తిరుపతి(విజయ సారథి):కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ లోని పలు హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తోందని, పెద్ద ఎత్తున సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను కనీస సౌకర్యాల కల్పనకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు.శుక్రవారం రామాపురం డంపింగ్ యార్డ్ ను మున్సిపల్ శాఖ మంత్రి గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మున్సిపల్ అధికారులు తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన రాష్ట్రంలో గత ప్రభుత్వం వదిలి వెళ్ళిన 85 లక్షల టన్నుల లెగసినీ, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలతో 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులను ఈ ప్రభుత్వానికి వదిలేసి వెళ్లారు అని అన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడు అని, గతంలోనే చంద్రబాబు నాయుడు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అమలు చేశారని, అలాగే 2014-19 సంవత్సరంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందనీ, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను అనేక కార్యక్రమాలు చేశామని, అనేక పరికరాలు కూడా మున్సిపాలిటీలకు ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం వాటిని పక్కన పడేసిందనీ, ఇప్పటి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అక్టోబర్ రెండవ తేదీ మచిలీపట్నంలో ప్రకటించారనీ 365 రోజుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న 85 లక్షలు టన్నుల చెత్తను క్లియర్ చేస్తామని తెలిపారని అన్నారు. అందులో భాగంగా పలు సార్లు సమావేశాలు, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని, అలాగే చెత్తను క్లియర్ చేయడానికి పలు కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు 45 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడం జరిగిందని ఇంకనూ రాబోయే మూడు నెలలలో 35 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మన తిరుపతి జిల్లా తీసుకుంటే జిగ్మా అనే కంపెనీ ముందుకు వచ్చిందని వాళ్లు రోజుకు 900 టన్నుల లెగసి క్లియర్ చేస్తున్నారు. అయితే రోజుకు వారు 2700 టన్నులు క్లియర్ చేయాల్సి ఉందనీ, ఏవైతే మున్సిపాలిటీలలో రోజువారీగా క్లియర్ చేయవలసిన లెగసీకన్నా తక్కువ చేస్తున్నారో సమీక్షించినప్పుడు వాటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని జిల్లాల పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా కు రావడం జరిగింది తెలిపారు. పవర్ కనెక్షన్ లేదని కంపెనీ వారి తెలుపుతున్నారని, జనరేటర్ మీద చేపడుతున్నారని సమస్యను క్లియర్ చేయాలని తెలుపగా జెసి గారిని ఫాలో అప్ చేయాలని ఆదేశించామని, నాలుగైదు రోజుల్లో పవర్ కనెక్షన్ ఇస్తామని ఎస్ఈ జీజూబజూటఇశ్రీ తెలిపారని అన్నారు. ఈ లెగసి క్లియరెన్స్ కార్యక్రమంలో కృషి చేస్తున్న అధికారులందరినీ మరియు కంపెనీ ప్రతినిధులను ప్రత్యేకంగా అందరిని అభినందిస్తున్నారని తెలిపారు. మున్సిపల్



శాఖ ద్వారా ప్రజలు కోరుకునేది ఏమంటే త్రాగడానికి స్వచ్ఛమైన నీరు, రోజువారిగా వచ్చే చెత్తను సాలిడ్ వేస్ట్ ను తొలగించడం, టాయిలెట్స్ నుంచి వచ్చే సీవరేజ్ వాటర్ ను క్లియర్ చేయడం, వర్షాలు వస్తే నీటిని బయటకు పోయేలా చేయడం, చక్కటి రోడ్లు, డ్రెయిన్లు కావాలని ప్రతి పౌరుడు కోరుకుంటారని అన్నారు. పార్కులు, సెంటర్ డివైడర్లు, మంచి స్కూల్లు, హాస్టళ్లు కావాలని ప్రజలు కోరుకుంటారు అన్నారు. సూపర్ సిక్స్ లో చెప్పిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తూ ఉన్నామని, లోటు బడ్జెట్ తో ఉన్నా కూడా అనేక హామీలను అమలు చేశామని, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పెద్ద ఎత్తున పెంచి లబ్ధిదారులకు అందిస్తున్నామని, నిన్న ఒక్కరోజే పదివేల కోట్ల రూపాయలను తల్లికి వందనం కార్యక్రమం కింద ఇంట్లో (మిగతా 7లో )

## విమాన ప్రమాదం..

### ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం

అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన నేపథ్యంలో ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఏఐ-171 నంబర్‌ను నిలిపివేయాలని నిర్ణయించింది. విమాన ప్రమాద మృతులకు గౌరవార్థంగా ఈ నెంబర్ ను నిలిపివేస్తున్నట్లు ఎయిర్ ఇండియా శనివారం ప్రకటించింది. ఏఐ-171 స్థానంలో ఏఐ-159 నెంబర్ విమానం అహ్మదాబాద్-లండన్ మధ్య సేవలందించనుందని తెలిపింది.కాగా, గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన విషాదకరమైన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మృతుల సంఖ్య 270కి పెరిగిందని వైద్యులు తెలిపారు. లండన్‌లోని గాట్విక్ విమానాశ్రయానికి వెళ్తున్న విమానం ఏఐ 171 గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ విమానాశ్రయం నుండి బయలుదేరిన నిమిషాలకే ఃఏ మెడికల్ హాస్టల్ భవనాన్ని ఢీకొట్టిన సంగతి తెలిసిందే.



## అమరావతిలో మళ్లీ ఆందోళనలు..



అమరావతి, జూన్ 14: రాజధాని అమరావతి ప్రాంత మహిళలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ కృష్ణంరాజు, వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని అమరావతి ప్రాంత రైతులు డిమాండ్ చేశారు. అందుకోసం శనివారం రాజధాని అమరావతి ప్రాంతంలో రైతులు మరోసారి ఆందోళన బాట పట్టారు. ఆ క్రమంలో తుళ్లూరులో సాక్షి చానెల్ యాజమాని వైఎస్ జగన్, వైఎస్ భారతీలకు వ్యతిరేకంగా వారు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. వీరిద్దరు వెంటనే క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. సాక్షి చానెల్‌ను వెంటనే మూసివేయాలంటూ ఈ సందర్భంగా వారు ప్లకార్డులు ప్రదర్శించారు.మరోవైపు మందడం గ్రామంలోని రైతులు, మహిళలు రహదారిపై బైఠాయించారు. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ ట్రాఫిక్‌ను క్లియర్ చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. రాజధాని ప్రాంత మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కృష్ణం రాజు, సజ్జల రామకృష్ణారెడ్డి క్షమాపణలు చెప్పే వరకూ ఈ ఆందోళనలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఈ ఇష్యూను సీరియస్‌గా తీసుకుని బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.




అమరావతి, జూన్ 14: శ్రీకాకుళం జిల్లా కూర్మ గ్రామంలో అగ్నిప్రమాద ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్( స్పందించారు. ఆధునిక హంగులు లేకుండా ఆధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరమన్నారు. అగ్నిప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు.సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైందని తెలిపారు. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్లల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారని అన్నారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఇటీవల కూర్మ గ్రామంలోని ఆధ్యాత్మిక ప్రసంగాలు చేసే రాధాకృష్ణ మందిరంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో భక్తులు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనలో విలువైన గ్రంథాలు, పుస్తకాలు అగ్నికి ఆహుతయ్యాయి. దాదాపు రూ.50 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు అంచనా. వెంటనే అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం రంగంలోకి దిగి పలు ఆధారాలను సేకరించాయి. గతంలోనూ దుండగులు ఇలాంటి దుశ్చర్య లకు పాల్పడ్డారని నిర్వాహకులు తెలిపారు.

# సంపాదకీయం

ఆదివారం 15-06-2025

## భారత్ రుద్రాస్త్ర, భార్గవాస్త్ర...

భారత సాయుధ దళాలు ఆధునిక యుద్ధ సాంకేతికతలో గణనీయమైన పురోగతి సాధిస్తున్నాయి. ఇప్పటికే దేశీయంగా అనేక ఆయుధాలు రూపొందించుకోవడంతోపాటు కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటోంది. ఇదే సమయంలో విదేశాల నుంచి కూడా అవసరమైన ఆయుధాలు కొనుగోలు చేస్తోంది. ఈ క్రమంలో నాగ్‌పూర్‌కు చెందిన సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (ూఆంఒ) రూపొందించిన 'రుద్రాస్త్ర' అనే హైబ్రిడ్ వర్టికల్ టేకాఫ్ అండ్ ల్యాండింగ్ మానవ రహిత విమానం (యూఏవీ)2025, జూన్ 11న రాజస్థాన్‌లోని పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్‌లో విజయవంతంగా పరీక్షించబడింది. దీనిని నిఘా, రక్షణ, గుర్తింపు, కచ్చితమైన దాడుల కోసం రూపొందించారు. ఇది భారత సైన్యానికి బహుముఖ సామర్థ్యాలను అందిస్తుంది. తాజా పరీక్ష భారత రక్షణ రంగంలో స్వదేశీ సాంకేతికత అభివృద్ధి, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది.రుద్రాస్త్ర యూఏవీ 50 కిలోమీటర్ల మిషన్ పరిధిలో అద్భుతమైన పనితీరును ప్రదర్శించింది, రియల్?టైమ్ వీడియో ఫీడ్‌ను స్థిరంగా అందించడంతోపాటు, సురక్షితంగా లాంచింగ్ పాయింట్‌కు తిరిగి వచ్చింది. లక్ష్యంపై చక్కర్లు కొట్టే సామర్థ్యంతో దీని మొత్తం పరిధి 170 కిలోమీటర్లకు చేరుకుంటుంది. ఇది 1.5 గంటల పాటు నిరంతరాయంగా గగనతలంలో ప్రయాణించగలదు. పరీక్ష సమయంలో, ఈ యూఏవీ యాంటీ?పర్సనల్ వార్‌హెడ్‌ను అత్యంత కచ్చితత్వంతో లక్ష్యంపై ప్రయోగించి, భూమికి సమీపంలో ఉన్నప్పుడు పేల్చడంలో విజయవంతమైంది. ఈ పరీక్ష భారత సైన్యం నిర్దేశించిన కఠిన ప్రమాణాలను అందుకుంది, ఈ రుద్రాస్త్ర బహుముఖ సామర్థ్యాలను నిరూపించింది.భారత్ డ్రోన్ యుద్ధ సాంకేతికతలో వేగంగా ముందుకు సాగుతోంది. రుద్రాస్త్రతోపాటు, సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ మరో కీలకమైన ఆయుధం, 'భార్గవాస్త్ర' అనే యాంటీ?డ్రోన్ వ్యవస్థను 2025 మే 13న ఒడిశాలోని సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో విజయవంతంగా పరీక్షించింది. ఈ వ్యవస్థ డ్రోన్ సమూహాలను నిష్క్రియం చేయడానికి మైక్రో?రాకెట్లను ఉపయోగిస్తుంది, ఇది ఆధునిక యుద్ధంలో డ్రోన్ బెదిరింపులను ఎదుర్కోవడానికి కీలకమైన సాధనంగా నిలుస్తుంది.డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ రుస్తుం సిరీస్ డ్రోన్లను అభివృద్ధి చేస్తోంది, ఇవి మధ్యస్థ ఎత్తులో ఎక్కువ సమయం ప్రయాణించే సామర్థ్యంతో రూపొందించబడ్డాయి. ఇవి నిఘా, యుద్ధం సామగ్రి సరఫరా కోసం ఉపయోగపడతాయి. అదానీ డిఫెన్స్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ వంటి ప్రముఖ సంస్థలు కూడా అధునాతన డ్రోన్ తయారీలో పాల్గొంటున్నాయి. ఇవి సరిహద్దు రక్షణ, యుద్ధ వ్యూహాలను మెరుగుపరుస్తున్నాయి.2025 మేలో జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో, ఇజ్రాయెల్ సాంకేతికత సహాయంతో బెంగళూరులోని ఆల్ఫా డిజైన్ టెక్నాలజీస్ రూపొందించిన స్కైస్ట్రైకర్ కామికేజ్ (ఆత్మాహుతి) డ్రోన్లను భారత సైన్యం విజయవంతంగా ఉపయోగించింది. ఈ డ్రోన్లు పాకిస్థాన్ రాడార్లు, కాన్వాయ్‌లు, ఇతర కీలక స్థావరాలను నాశనం చేశాయి. ఇది భారత్ డ్రోన్ యుద్ధ సామర్థ్యాలను అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా చేసింది.రుద్రాస్త్ర యూఏవీ, భార్గవాస్త్ర వంటి స్వదేశీ వ్యవస్థలు భారత రక్షణ రంగంలో సాంకేతిక స్వావలంబన దిశగా దూసుకెళ్తున్నాయి. ఈ వ్యవస్థలు ఆధునిక యుద్ధంలో కీలకమైన డ్రోన్ బెదిరింపులను ఎదుర్కోవడంతోపాటు, నిఘా, కచ్చితమైన దాడులు, సరిహద్దు రక్షణలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయి. ఆఖీఆా, ూఆంఒ ఇతర సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ, భారత సైన్యాన్ని అత్యాధునిక యుద్ధ సామర్థ్యాలతో బలోపేతం చేస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో స్కైస్ట్రైకర్ డ్రోన్ల వినియోగం భారత్?ఇజ్రాయెల్ సాంకేతిక సహకారం ఫలితాలను ప్రదర్శించింది. ఈ విజయాలు భారత్‌ను డ్రోన్ యుద్ధ సాంకేతికతలో ప్రపంచ నాయకుడిగా నిలపడానికి దోహదపడతాయి. అయితే, ఈ సాంకేతికతలను మరింత సమర్థవంతంగా, స్థిరమైన ఉత్పత్తి, శిక్షణతో అమలు చేయడం భవిష్యత్తులో కీలకం.రుద్రాస్త్ర, భార్గవాస్త్ర, స్కైస్ట్రైకర్ వంటి డ్రోన్ వ్యవస్థలు భారత రక్షణ రంగంలో స్వదేశీ సాంకేతికత, అంతర్జాతీయ సహకార సమ్మేళనాన్ని సూచిస్తున్నాయి. ఈ పురోగతులు భారత సాయుధ దళాలను ఆధునిక యుద్ధ సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేస్తూ, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేస్తున్నాయి.

# గద్దర్ అవార్డ్సు లో గద్దర్ మిస్సింగ్

హైదరాబాద్, జూన్ 14, ఏం చేసినా వివాదమే.. ఏదో ఒక లోపమే.. సోషల్ మీడియాలో రభస అవుతున్నది. ప్రధాన మీడియా దెప్పి పొడుస్తోంది. అయినప్పటికీ రేవంత్ ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోంది. చివరికి ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా ఉండడం లేదు.. ఇలా ఎందుకు జరుగుతోందో అర్థం కావడం లేదు. ప్రభుత్వ వైఫల్యమా? విపరీతమైన నిర్లక్ష్యమా? అనేది అంతు పట్టడం లేదు . అప్పుడెప్పుడో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నంది అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఆ తర్వాత ఇప్పటివరకు ఆ పురస్కారాలను ఇచ్చింది లేదు. కెసిఆర్ ప్రభుత్వం మొత్తానికే ఆ అవార్డులను కోల్డ్ స్టోరేజ్ లో పడేసింది. దాదాపు దశాబ్ద కాలంగా తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం తరఫున అవార్డులు ఇచ్చింది లేదు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించి పురస్కారాలు అందించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణలో వాగ్గేయకారుడుగా.. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన గద్దర్ స్మృత్యర్థం అవార్డును ప్రకటించారు రేవంత్ రెడ్డి. గద్దర్ పేరు మీద ఉత్తమ చిత్రాలకు, ఉత్తమ నటినటులకు, సాంకేతిక నిపుణులకు, ఇతర బృందాలకు పురస్కారాలను అందిస్తామని వెల్లడించారు. అంతేకాదు అవార్డుల కమిటీని కూడా ఏర్పాటు చేశారు. సినీ నటి జయసుధ, ప్రఖ్యాత నిర్మాత దిల్ రాజులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఉత్తమ చిత్రాలు, ఉత్తమ నటీనటులు, ఇతర సాంకేతిక బృందాలకు అవార్డులను ప్రకటించింది ప్రభుత్వం. శనివారం అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ప్రభుత్వం చేసిన తప్పు వివాదంగా మారింది. సోషల్ మీడియాలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది.గద్దర్ అవార్డుల ప్రధానోత్సవానికి సంబంధించి ముద్రించిన ఆహ్వాన పత్రికలో రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దిల్ రాజు ఫోటోలను మాత్రమే ప్రచురించారు. గద్దర్ అవార్డుకు సంబంధించిన ప్రతిమను కూడా అందులో ప్రముఖంగా చూపించారు. అయితే టీజీఎఫ్ఏ పేరుమీద ఈ ఆహ్వాన పత్రికను ముద్రించారు. అయితే ఈ ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటోను ముద్రించడం మర్చిపోయినట్టున్నారు. ఆహ్వాన పత్రిక ఒక్కసారిగా వెలుగులోకి రావడంతో వివాదం మొదలైంది. అసలే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి.. బజార్లో నిలబెట్టడానికి భారత రాష్ట్ర సమితి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఈలోగా ఈ ఆహ్వాన పత్రిక విషయం వెలుగులోకి రావడంతో సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి నెగిటివ్ ప్రచారానికి శ్రీకారం చుట్టింది.. ఇన్నేళ్లపాటు అవార్డులు ఎందుకు ఇవ్వలేదు? అనే విషయాన్ని పూర్తిగా మర్చిపోయి? అధికారంలో ఉన్నప్పుడు గద్దర్ కు అపాయింట్మెంట్ ఇవ్వని విషయాన్ని పక్కనపెట్టి.. రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి ప్రయత్నాలు చేస్తోంది.అయితే ఇంత జరుగుతున్నప్పటికీ.. ఇంతలా నెగటివ్ ప్రచారం చోటు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం తరఫునుంచి ఇంతవరకు ఒక్కరు కూడా మాట్లాడలేదు. అఫ్ కోర్స్ ఇటీవల కాలంలో భారత రాష్ట్ర సమితి ఎన్ని రకాలుగా ఆరోపణలు చేసినా.. ఏ స్థాయిలో విమర్శలు చేసినా.. కాంగ్రెస్ పార్టీ నుంచి స్పందన ఉండటం లేదు. ఆ పార్టీలో అధికార ప్రతినిధులు ఉన్నామంటే ఉన్నారు. పదవుల కోసం పైరవీలు చేయడం తప్ప.. ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేయడం తప్ప.. వారు పార్టీ కోసం చేస్తున్నది ఏమీ లేదని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇక ఎప్పటి లాగానే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాలో రెచ్చిపోతోంది. యధావిధిగా కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్దంగా ఉండిపోతుంది. పాపం చేసింది కూడా చెప్పుకోలేని దుస్థితి కాంగ్రెస్ పార్టీది. చేసే పనిలో ఫర్ఫెక్షన్ వదిలేసి వివాదాల పాలయ్యే దారుణం ఆ నాయకత్వానిది.. పాపం రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఎప్పుడు తన తప్పులు సరిదిద్దుకుంటుందో.. ఎప్పుడు వివాదాలకు ఆస్కారం ఇవ్వకుండా చూసుకుంటుందో..

# ట్రెండింగ్ లో కేసీఆర్ జగన్ కం బ్యాక్ ...

హైదరాబాద్, జూన్ 14 అధికారం కోసం రాజకీయ పార్టీలు ఏమైనా చేస్తాయి. ఎలాంటి పనులకైనా పాల్పడుతుంటాయి. ఎందుకంటే అధికారం అనేది మత్తు లాంటిది. అధికారమనేది మంత్రదండం లాంటిది. దానివల్ల వెనకేసుకోవచ్చు.. దాచుకోవచ్చు.. గిట్టని వాళ్లను పాదాల కింద తొక్కవచ్చు. అందువల్లే రాజకీయ నాయకులు అధికారం కోసం అర్రులు చాస్తూ ఉంటారు.వెనకటి కాలంలో అధికారం కోసం రాజకీయ నాయకులు విస్తృతంగా ప్రచారాలు నిర్వహించేవారు. కార్యకర్తలతో మంతనాలు జరిపేవారు. పై స్థాయి నాయకులతో భేటీలు నిర్వహించేవారు. కానీ ఇప్పుడు రాజకీయాల ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది కదా. రాజకీయాలు చేసే తీరు పూర్తిగా వేరే తీరు సంతరించుకుంది కదా. అందువల్లే రాజకీయ నాయకులు తమ సిద్ధాంతాలను మార్చేసుకున్నారు. తమ వ్యూహాలకు వేరే విధంగా పదును పెట్టుకున్నారు. సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన తర్వాత రాజకీయ నాయకులు మరింతగా మారిపోయారు. ఒకరకంగా చెప్పాలంటే ప్రజలతో సంబంధాలు నెరిపే కంటే.. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ జాబితాలో ఈ నాయకుడు ఆ నాయకుడు అని తేడా లేదు.. అందరూ అలానే ఉన్నారు.అధికారంలో ఉన్నప్పుడు ప్రజలు గుర్తుకురారు. కేవలం వారి సొంత ప్రయోజనాలు మాత్రమే నాయకులకు గుర్తుకు వస్తుంటాయి. అధికారం దూరమైతే వారికి ప్రజలు గుర్తుకు వస్తుంటారు. ముందుగానే చెప్పినట్టు ఈ కాలంలో సామాజిక మాధ్యమాల వినియోగం పెరిగిపోయింది.. సోషల్ మీడియా లేకుంటే రాజకీయ నాయకులకు నిమిషం కూడా గడవలేని పరిస్థితి నెలకొంది. అందువల్లే వారు సోషల్ మీడియాలో తమ కిరాయి సైన్యంతో రకరకాల ప్రచారాలు చేయిస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి ఏదో జరిగిపోతుందని.. ప్రజలు మొత్తం తీవ్రమైన దుఃఖంలో ఉన్నారని.. విపరీతమైన కష్టంలో ఉన్నారని.. ఈ సమయంలో తమ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ఆ రాజకీయ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో పెద బొబ్బలు పెడుతున్నారు. అంతేకాదు తమ సోషల్ మీడియా సైన్యంతో రకరకాల వీడియోలు రూపొందించి పోస్ట్ చేస్తున్నారు.. వాస్తవానికి ప్రజలు తిరస్కరిస్తేనే కదా అధికారాన్ని కోల్పోయింది.. ప్రతిపక్ష స్థానానికి పరిమితమైంది.. మరి ఆ మాత్రం సోయి ఆ రాజకీయ పార్టీల నాయకులకు ఎందుకు లేకుండా పోయింది.. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను ఏ విధంగా ఇబ్బంది పెట్టారు.. ఏ విధంగా హింసించారు అనేది ఆ నాయకులకు గుర్తుకు రాదా.. పోనీ గుర్తుకు ఉండదా.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఒక వీడియోను కొంతమంది తెగ సర్కులేట్ చేస్తున్నారు. ఆ వీడియోలో రెండు తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రులు కెసిఆర్, వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారు. గతంలో వీరిద్దరూ ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పుడు.. భాయీ భాయీ అన్నట్టుగా తిరిగేవారు. అంతేకాదు ఒకరికి ఒకరు సహాయం కూడా చేసుకున్నారు. ఈ క్రమంలో వారిద్దరూ మళ్లీ అధికారంలోకి రావాలని.. వారిద్దరి కోసం రెండు తెలుగు రాష్ట్రాలు ఎదురుచూస్తున్నాయని కొంతమంది గతంలో ఉన్న దృశ్యాలను వీడియోలుగా రూపొందించి సోషల్ మీడియాలో సర్కులేట్ చేస్తున్నారు. అంతేకాదు వీరిద్దరూ తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా రావాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు.. వాస్తవానికి ఈ మాటలు అంటున్నది ప్రజలు కాదు.. సామాన్యులు అంతకన్నా కాదు. కేవలం ఈ పార్టీల పెయిడ్ సోషల్ మీడియా గ్రూపులు..ముందుగానే చెప్పినట్టు ప్రజలతో సంబంధాలను పెంచుకోవడానికి నేటి కాలంలో రాజకీయ నాయకులు ఇష్టం చూపించడం లేదు. ఆసక్తిని ప్రదర్శించడం లేదు. కోటలాటి గృహాలలో ఉండుకుంటూ? ఇనుప కాంచన నిర్మించుకుంటూ అందులో నివసిస్తున్నారు. అలాంటి వారికి అధికారాన్ని తిరిగి తెప్పించడానికి కొంతమంది సోషల్ మీడియాలో గంగ వెర్రులు ఎత్తుతున్నారు. లేనిపోని ప్రచారం చేసి ఏదో జరిగిపోతుంది అనే భ్రమ కల్పిస్తున్నారు.

## ఇంకా కీలక శాఖలకు సీఎం దగ్గరే...

హైదరాబాద్, జూన్ 14, ప్రాంతీయ పార్టీలకు ఆయా రాష్ట్రాల రాజధానులలో కార్యాలయాలు ఉంటాయి. ప్రాంతీయ పార్టీలో వ్యక్తిస్వామ్యం నడుస్తుంది కాబట్టి.. ఆయన చెప్పినట్టుగానే పదవుల కేటాయింపు జరిగిపోతుంది. ఇది మనదేశంలో అత్యంత సర్వసాధారణమైన విషయం. అదే జాతీయ పార్టీ అయితే ఢిల్లీలో కార్యాలయాలు ఉంటాయి.. చాలామంది పెత్తనాలు సాగుతూ ఉంటాయి కాబట్టి.. ప్రతి విషయంలోనూ మంతనాలు జరుగుతూ ఉంటాయి.జాతీయ పార్టీలో నాయకులు ఒక్కో తీరుగా ఉంటారు. అందరిని సమన్వయం చేసుకొని.. అందరిని మచ్చిక చేసుకొన్న తర్వాతే పదవులు లభిస్తాయి. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఈ సంస్కృతి ఎప్పటి నుంచో ఉంది. అందువల్లే ఆ పార్టీలో ఏదైనా సాధ్యమే అనే నానుడి కూడా పుట్టింది. ముఖ్యమంత్రిలను కీలుబొమ్మలు లాగా మార్చి.. వారితో ఆటలాడించే పార్టీగా కాంగ్రెస్ కు జాతీయ రాజకీయాలలో మంచి పేరే ఉంది. అక్కడ దాకా ఎందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక సందర్భాలలో ముఖ్యమంత్రులను మార్చి కాంగ్రెస్ పార్టీ తన పేరును మరొకసారి సార్ధకం చేసుకుంది. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న సమయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత రోశయ్యను ముఖ్యమంత్రిని చేసింది. ఆ తర్వాత కొద్ది రోజులకు రోశయ్యను పక్కనపెట్టి కిరణ్ కుమార్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టింది. బహుశా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చివరి ముఖ్యమంత్రిగా సేవలు అందించిన రికార్డు కిరణ్ కుమార్ రెడ్డి సొంతం చేసుకున్నారు.. సరిగ్గా 11 సంవత్సరాల క్రితం తెలుగు రాష్ట్రం విడిపోయింది.. రెండు ముక్కలైంది. ఇందులో తెలంగాణ రాష్ట్రంలో రెండు పర్యాయాలు భారత రాష్ట్ర సమితి అధికారాన్ని అనుభవించింది. ఇక ఆంధ్రప్రదేశ్లో ఒకసారి టిడిపి.. మరొకసారి వైసిపి అధికారంలోకి వచ్చాయి. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారాన్ని దక్కించుకుందితెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాది పరిపాలన విజయవంతంగా పూర్తి చేసుకుంది. రెండవ ఏడాదిలోకి అడుగు పెట్టింది. ఇటీవల మంత్రివర్గ విస్తరణ కూడా చేపట్టింది. అందులో ముగ్గురికి మంత్రి పదవులు లభించాయి. వారంతా కూడా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే. ఈ క్రమంలో వారికి కేటాయించిన శాఖల విషయంలో అనేక మతలబు జరిగింది. కనుక సందర్భంలో ముఖ్యమంత్రి వద్ద ఉన్న మున్సిపల్ శాఖను తనకు కావాలని కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి కోరినట్లు తెలుస్తోంది. ఇదే విషయంపై ఢిల్లీలో భారీ స్థాయిలో మంతనాలు జరిపినట్లు తెలుస్తోంది. అయితే ముఖ్యమంత్రి హస్తిన వెళ్లిన తర్వాత ఒక్కసారిగా సీన్ మారిపోయిందని.. తన వద్ద ఉన్న కార్మిక శాఖ, ఎస్సీ , ఎస్టీ, దివ్యాంగులు, పశుసంవర్ధక శాఖలను మాత్రమే ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పుకున్నట్టు తెలుస్తోంది. తన వద్ద ఉన్న విద్య, హోం, మున్సిపల్ శాఖలను ఇవ్వడానికి ఒప్పుకోనట్లు తెలుస్తోంది. వాస్తవానికి తన వద్ద ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని హస్తినలో విలేకరులతో జరిగిన చిట్ చాట్ లో రేవంత్ రెడ్డి వెల్లడించారు. దీంతో తమకు కీలక శాఖలు దక్కుతాయని.. కొత్తగా ఏర్పడిన మంత్రులు భావించారు. కానీ అది అంత సులభం కాదని రేవంత్ రెడ్డి నిరూపించారు. కాకపోతే అధిష్టానం అనుమతి తీసుకుని తనకు అనుకూలంగా వ్యవహారాల సాగేలా రేవంత్ పావులు కదిపారు. దీంతో కొత్తగా ఏర్పడిన మంత్రులకు నామమాత్రంగా శాఖలు దక్కాయి. మంత్రి పదవవైతే దక్కింది చాలు.. శాఖల సంగతి తర్వాత అన్నట్టుగా.. ఆ మంత్రుల శైలి ఉన్నట్టు తెలుస్తోంది.

## విద్యుత్ వైర్లు తగలడంతో టిప్పర్ దగ్ధం డ్రైవర్ మృతి

సంగారెడ్డి,కాజిపల్లి గ్రామంలో ఉన్న బిల్వాని కంకర క్రెషర్లో అగ్నిప్రమాదం సంభవించింది. హైటెన్షన్ విద్యుత్ వైర్లు టిప్పర్ కు తగలడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. ఘటనలో టిప్పర్ పూర్తిగా దగ్ధం అయింది. మంటల్లోచిక్కుకుని డ్రైవర్ రాంసుజన్ మృతి చెందాడు. మృతుడు మృతుడు మధ్యప్రదేశ్ కు చెందిన వ్యక్తి. ఐడీఎబొల్లారం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అహ్మదాబాద్ ఘటనపై ఎన్నో అనుమానాలు



గాంధీనగరం, జూన్ 14,మూలుగా మనం బైక్ మీద ప్రయాణిస్తున్నప్పుడు.. అనేక జాగ్రత్తలు తీసుకుంటాం. హెల్మెట్ పెట్టుకుంటాం, టైర్లలో గాలి ఉందో, లేదో చూసుకుంటాం. పెట్రోల్ ను చెక్ చేసుకుంటాం.. ఇక త్రి చక్ర, నాలుగు చక్రాల వాహనాలలో ప్రయాణిస్తున్నప్పుడు మరింత జాగ్రత్తగా ఉంటాం అలాంటిది ఒక దేశం నుంచి మరొక దేశానికి వెళ్తున్నప్పుడు.. అది కూడా అంతర్జాతీయ విమానం ప్రయాణిస్తున్నప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఏ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి? కానీ ఇవేవీ పాటించలేదా? విమానాన్ని పరిశీలించలేదా? నిర్లక్ష్యంగా వదిలేశారా? ప్రయాణికుడు తాను పరిశీలించిన లోపాలను ట్విట్టర్ వేదికగా విమానయాన సంస్థకు తెలియజేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయిందా? ఇప్పుడు ఇవే ప్రశ్నలను నిపుణులు లేవనెత్తుతున్నారు. జరిగిన దారుణంపై భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.. టేక్ ఆఫ్ ఆయన విమానం వెంటనే కూలిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. గతంలో పైలట్ పనిచేసిన అనుభవం ఎహసాన్ ఖలీద్ అనే వ్యక్తికి ఉంది. ఈ ప్రమాదాన్నిపద్యంలో ఆయన స్పందించారు. విమానానికి

## పక్షి ఏమైనా ఢీ కొట్టిందా

ల్యాండింగ్ గేర్ కిందికి ఎలా ఉంటుందని ఆయన విస్మయ వ్యక్తం చేశారు. ఆ గేర్ కిందికి ఉండడం పట్ల అనుమానం వ్యక్తం చేశారు. విమానం నడుపుతున్న పైలట్ ఏటీసీకి "మేడే కాల్" ఇచ్చారంటే అందులో వ్యవస్థ విఫలమైనట్టేనని పేర్కొన్నారు.. అసలు ల్యాండింగ్ గేర్ కిందకు ఉండడమే అర్థం కావడం లేదని ఆయన పేర్కొన్నారు. "విమానం గాల్లో ఎగిరిన వెంటనే ల్యాండింగ్ గేర్ దానంతట అదే లోపలికి వెళ్ళిపోతుంది. కూలిన విమానానికి సంబంధించిన ల్యాండింగ్ గేర్ కిందకు ఉంది. ఈ ప్రకారం ఇంజన్ విఫలం చెందినట్టే భావించాలని" ఖలీద్ చెప్తున్నారు. " లోహ విహంగం శక్తిని కోల్పోయింది. దానికి ఇంజన్లో తలెత్తిన లోపం కూడా కారణం కావచ్చు. సాధారణంగా విమానానికి సంబంధించి రెండు ఇంజన్లు ఒకేసారి వైఫల్యం చెందే అవకాశాలు ఉండదు. ఒకవేళ అంతటి స్వల్పకాలంలో ఏదైనా పక్షి ఢీకొంటే కూడా ఇంజన్లు విఫలమయ్యే అవకాశం లేదని" ఎహసాన్ ఖలీద్ పేర్కొన్నారు.అమెరికాలో ఏరో స్పేస్ సేఫ్టీ కన్సల్టెంట్ గా పనిచేస్తున్న ఆంటోనీ బ్రిక్ హౌస్ కూడా ఖలీద్ మాదిరిగానే అనుమానాలను వ్యక్తం చేశారు. టేక్ ఆఫ్ అయిన విమానానికి ల్యాండింగ్ గేర్ అసహజంగా ఉండడం ఈ ప్రమాదానికి కారణమని ఆయన భావించారు. విమానం ఉన్నట్టుండి ఒకేసారి కూలిపోతున్నప్పుడు.. ఆ దృశ్యాలను చూస్తే రన్వే వైపు ప్రయాణిస్తున్నట్టుగా కనిపించిందని ఆయన పేర్కొన్నారు.. " అంతమంది ఉన్న విమానం ప్రయాణించడానికి పూర్తి సంసిద్ధతతో ఉందా? విమానాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేశారా? విమానానికి కీలకమైన రెక్కల స్లాట్, ఫ్లాప్ లు సరైన మార్గంలోనే ఉన్నాయా? అవి విమానం ఎగరడానికి సహకరిస్తున్నాయా? విమానం కూలిపోయిన తర్వాత కనిపిస్తున్న దృశ్యాలను చూస్తుంటే అలాగే అనిపిస్తోంది. విమానాలను నడిపే క్రమంలో ల్యాండింగ్, టేక్ ఆఫ్ అనేవి అత్యంత జాగ్రత్తగా చేపట్టాల్సిన దశలు.. గాల్లో ఎగిరిన అభిమానాలు 200 నుంచి 650 అడుగులకు పైగా ఎత్తుకు చేరుకోలేనప్పుడు పైలెట్లు కచ్చితంగా టేక్ ఆఫ్ ఆపేస్తారు. అలాంటప్పుడు చివరి దశలో ఉండగానే ఈ సమస్య ఉత్పన్నమై ఉంటుందని"అమెరికా

ఏవియేషన్ సేఫ్టీ కన్సల్టెంట్ జాన్ ఎం కాక్స్ ప్రకటించారువిమానానికి సంబంధించిన రెండు ఇంజిన్ లు విఫలం కావడం లేదా పక్షి ఢీకొట్టడం వల్లే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని నిపుణులు అంచనాబిస్తున్నారు.. విమానం కూలిపోతున్నప్పుడు.. ఆ దృశ్యాలను చూస్తుంటే ఇంజన్లు శక్తిని అందించడంలో విఫలమైనట్టు తెలుస్తోంది. ఇదే అభిప్రాయాన్ని విమానయాన శాఖలో వైట్ బాడీ పైలెట్లుగా పనిచేస్తున్న వ్యక్తులు వ్యక్తం చేశారు. ఒక ఇంజన్ గనుక విఫలమైతే విమానం ఊగిపోతుంది.. కానీ అక్కడ అలాంటి పరిస్థితి లేదు. పైగా అభిమానం స్థిరంగానే ఉంది. ఈ ప్రకారం చూసుకుంటే రెండు ఇంజన్లు విఫలమైనట్టే అనుకోవాలి. రెండు ఇంజన్లలో థ్రస్ట్ లేదని ఓ కమాండర్ వెల్లడించారు. అనుకోకుండా పక్షులు ఢీకొంటే వెంటనే ఇంజన్లలో మంటలు ఏర్పడి ఉండవచ్చని.. అందువల్లే విమానం తన రెండు శక్తిని కోల్పోయి ఉంటుందని సీనియర్ పైలెట్లు చెబుతున్నారు.. ఒక ఇంజన్ విఫలం కావడం వల్ల.. లాండింగ్ గేర్ పైకి రాకపోవడం వల్ల.. రెండవ ఇంజన్ కూడా పూర్తిస్థాయిలో శక్తిని ఉత్పత్తి చేయలేకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగి ఉంటుందని..ఆ సీనియర్ పైలెట్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# సర్పంచ్, ఎంపీటీసీల లిస్టు ఇవ్వండి:మీనాక్షి నటరాజన్



హైదరాబాద్,జూన్ 14 తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నర తరువాతే పదవుల పంపకంపై ముందడుగు వేసింది. తొలుత ఆశావాహులైన కొందరు నేతలకు నామినేటెడ్పోస్టులను పార్టీ కట్టబెట్టింది.కొద్దిరోజుల కిందటే పీసీసీ కార్యవర్గాన్ని అధినాయకత్వం ప్రకటించింది. కొత్తగా మంత్రివర్గ విస్తరణ చేపట్టి ముగ్గురికి క్యాబినెట్లో అవకాశం కల్పించింది. తాజాగా తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతపై దృష్టి సారించారు. దీంతోనే శుక్రవారం గాంధీ భవన్లో డీసీసీ అధ్యక్షులతో పాటు రాష్ట్ర స్థాయి సంస్థాగత నిర్మాణ పరిశీలకులతో జూమ్ మీటింగ్నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ హాజరయ్యారు. ఈసందర్భంగా మీనాక్షి నటరాజన్డీసీసీ అధ్యక్షులు, పరిశీలకుల ద్వారా పలు అభిప్రాయాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు నెలలకే గ్రామ పంచాయతీలతోపాటు ఆ తరువాత వరుసగా మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, కొన్ని మునిసిపాలిటీల పాలకవర్గాల పదవీకాలం ముగిసింది. వీటిలో సర్పంచ్‌ల పదవీకాలం 2024 ఫిబ్రవరికే ముగియగా.. అప్పటి నుంచి గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన నడుస్తోందన్న విషయాన్ని మీనాక్షి దృష్టికి తెచ్చారు.స్థానిక సంస్థల తర్వాతే మండల కాంగ్రెస్ పార్టీ.అయితే, గ్రామాల్లో పార్టీ పదవులపైనే ఆశలు పెట్టుకున్న నేతలు త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం అవుతున్నారు. ఇలాంటి తరుణంలో మండల కాంగ్రెస్పార్టీ నాయకత్వ నియామకాలు చేపడితే ఎలా ఉండనుందని మీనాక్షి డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను అడిగినట్టు తెలిసింది. ఒకవేళ ఇప్పటికిప్పుడు మండల కాంగ్రెస్పార్టీ నాయకత్వాన్ని ప్రకటిస్తే.. పదవులు దక్కని వారితో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదమే ఎక్కువ ఉన్నదని అధినాయకత్వం ఒక ఆలోచనకు వచ్చినట్టు తెలిసింది. ఎందుకంటే, పదవులు దక్కని వారు వేరేచర పార్టీలో వెళ్లిపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్పార్టీకి ఎదురుదెబ్బ తగిలే అవకాశముందని మీనాక్షి నటరాజన్భావించినట్టు సమాచారం. దీంతోనే ఆమె మండల కాంగ్రెస్పార్టీ నాయకత్వం ఇప్పుడు కాకుండా.. స్థానిక సంస్థల తర్వాతే చేపట్టడమే బెటర్అని డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులతో వ్యాఖ్యానించినట్టు తెలిసింది. దీనికి అందరూ ఏకీభవించడంతో మండల కాంగ్రెస్పార్టీ నియామకాలు జోలికి వెళ్లవద్దని డిసైడయిందని ఆ పార్టీ వర్గీయుల సమాచారం. 2017 నుంచి సర్పంచ్, ఎంపీటీసీల లిస్టు ఇవ్వండి..ఇదిలాఉంటే.. 2017 సంవత్సరం నుంచి కాంగ్రెస్పార్టీల కొనసాగుతూ సర్పంచ్, ఎంపీటీసీలు గెలిచిన ప్రజాప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థులు జాబితా ఇవ్వాలని డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను మీనాక్షి నటరాజన్కోరారు. వాస్తవానికి డీసీసీ అధ్యక్షులు, పరిశీలకులను ఏర్పాటు చేసిన అధిష్టానం మండల కాంగ్రెస్పార్టీకి సంబంధించిన ఇదివరకే ఒక్కో మండలం నుంచి నలుగురి చొప్పున పేర్లతో కూడిన జాబితాను సిద్దం చేశారు. ప్రస్తుతానికి ఇంచార్జి మీనాక్షి నటరాజన్సూచనకున్న నిర్ణయంతో ఆయా జాబితా కాకుండా సర్పంచ్, ఎంపీటీసీలు గెలిచిన ప్రజాప్రతినిధులు, పోటీ చేసిన అభ్యర్థుల పేర్లు త్వరగా పేర్లు అందజేయాలని సూచించినట్లు తెలిసింది.పదవుల్లో సామాజిక న్యాయం పాటించంకాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తుందని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. పార్టీలోనూ ప్రభుత్వంలోనూ పదవుల పంపిణీ సామాజిక న్యాయం పరంగా జరుగుతుందన్నారు.రాహుల్ గాంధీ మార్గదర్శనంలో "సమాజంలో ఎవరి వాటా వారికే" అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఇప్పటివరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా పార్టీ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి సరైన గుర్తింపునిస్తూ ముందుకు తీసుకెళతున్నామని చెప్పారు. పార్టీ కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, పదవులు లభిస్తాయని స్పష్టంగా పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో పకడ్బందిగాస్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పకడ్బందిగా చేపట్టాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నేతలకు సూచించారు. మండల, జిల్లా స్థాయి కమిటీల నిర్మాణం సకాలంలో పూర్తిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర పరిశీలకులు, కో-ఆర్డినేటర్లు నిబద్ధతతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను తెలంగాణలో విస్తృతంగా, విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఇతర రాష్ట్రాలకన్నా ముందుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఘనత మనదేనని పేర్కొన్నారు.

## ఈనెల 19న శుభాన్షు శుక్లా అంతరిక్ష యాత్ర? ఇస్రో

న్యూ డిల్లీ జూన్ 14సాంకేతిక సమస్యతో వాయిదా పడిన స్పేస్ ఎక్స్ డ్రాగన్ వ్యోమనౌక ప్రయోగానికి సంబంధించి కొత్త తేదీని ఇస్రో (మోఖీూ) తాజాగా ప్రకటించింది. ఈనెల 19న ఈ ప్రయోగం చేపట్టనున్నట్లు వెల్లడించింది. అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి ఈ ప్రయోగం జరగనుంది. ఈ ప్రయోగం ద్వారా భారత్, పోలండ్, హంగేరీకి చెందిన నలుగురు వ్యోమగాములను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపుతున్నారు. ఈ మిషన్‌కు భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా పైలట్‌గా వ్యవహరించబోతున్నారు.అమెరికా ప్రైవేట్ స్పేస్ సంస్థ 'యాక్సియమ్' చేపడుతున్న మానవ సహిత అంతరిక్ష ప్రయోగం 'ఏఎక్స్-4' మిషన్ లో భాగంగా స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా వీరు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లనున్నారు. దీంతో ప్రైవేట్ రోదసి యాత్ర ద్వారా ఐఎస్‌ఎస్‌కు వెళ్లిన తొలి భారత వ్యోమగామిగా శుభాన్షు చరిత్రకెక్కనున్నారు. ఇప్పటికే భారత్‌కు చెందిన ప్రముఖ వ్యోమగామి రాకేశ్ శర్మ రోదసి యాత్ర చేపట్టిన విషయం తెలిసిందే.




రష్యా సహకారంతో అంతరిక్షయానం చేశారు. రాకేశ్ శర్మ రోదసి యాత్ర చేసిన నాలుగు దశాబ్దాల (1984) తర్వాత శుభాన్షు ఈ గౌరవాన్ని దక్కించుకోనున్నారు. నాసా సహకారంతో శుక్లా ఐఎస్‌ఎస్‌లో వివిధ శాస్త్రీయ పరిశోధనలు చేయనున్నారు. పైలట్‌గా ఈ యాత్రలో పాల్గొనేందుకు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్నానని శుక్లా ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.నిజానికి మే 29నే ఈ ప్రయోగం జరగాల్సి ఉండగా వాయిదా పడింది. తొలుత ఈ ప్రయోగాన్ని జూన్ 8వ తేదీకి వాయిదా వేశారు. ఆ తర్వాత జూన్ 10, జూన్ 11కు వాయిదా పడింది. యాక్సియం-4 మిషన్‌కు సంబంధించిన ఫాల్కన్-9 రాకెట్ తనిఖీల్లో ద్రవరూప ఆక్సిజన్ లీకేజ్ కారణంగా జూన్ 11న జరగాల్సిన ఈ ప్రయోగం మళ్లీ వాయిదా వేశారు. లీకేజ్‌కు సంబంధించిన మరమ్మత్తులు పూర్తిచేసేందుకు మరింత సమయం పడుతుందని, రాకెట్ లాంచింగ్‌ను వాయిదా వేస్తున్నట్టు స్పేస్‌ఎక్స్ తెలిపింది. ఈ క్రమంలో ఇప్పుడు కొత్త తేదీని ప్రకటించింది.

## కల్పికకు వరుస కేసులు

హైదరాబాద్, జూన్ 14, సినీ నటి కల్పికా గణేశ్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఇప్పటికే ప్రిజం క్లబ్ వ్యవహారంలో కేసు ఎదుర్కొంటున్న ఆమెపై తాజాగా మరో సైబర్ క్రైమ్ కేసు నమోదైంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తనను అసభ్య పదజాలంతో దూషించారని, ఆన్‌లైన్‌లో వేధింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ కీర్తన అనే యువతి హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే, కల్పికా గణేశ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా తనను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన భాషను ఉపయోగించారని బాధితురాలు కీర్తన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తన గురించి అభ్యంతరకరమైన స్టేటస్‌లు పెట్టడంతో పాటు, ఇన్‌బాక్స్‌కు మెసేజ్‌లు పంపి దారుణంగా మాట్లాడారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వేధింపులకు సంబంధించి కొన్ని స్క్రీన్‌షాట్లను కూడా కీర్తన పోలీసులకు ఆధారాలుగా సమర్పించారు.బాధితురాలి నుంచి ఫిర్యాదు స్వీకరించిన హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు, ప్రాథమిక ఆధారాలను పరిశీలించిన అనంతరం నటి కల్పికా గణేశ్ పై కేసు నమోదు చేశారు. ఐటీ చట్టం 2000-2008లోని సెక్షన్ 67, అలాగే భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్) లోని సెక్షన్లు 79, 356 కింద ఈ కేసును నమోదు చేశారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.కాగా, కొద్ది రోజుల క్రితమే హైదరాబాద్‌లోని ప్రిజం పబ్ వివాదంలో కూడా కల్పికా గణేశ్ పేరు వినిపించిన సంగతి తెలిసిందే. ఆ కేసుకు సంబంధించి కూడా ఆమెపై కేసు నమోదై విచారణ కొనసాగుతోంది. ఇప్పుడు ఈ తాజా సైబర్ వేధింపుల ఆరోపణలతో కల్పిక మరోసారి చిక్కుల్లో పడినట్లయింది.

## సైప్రస్ కు మోడీ.. టార్గెట్ టర్కీ...

న్యూఢిల్లీ, జూన్ 14 జీ7 సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్రమోదీ కెనడాకు వెళ్లనున్నారు. మొదట ఈ సదస్సుకు భారత్‌కు ఆహ్వానం అందలేదు. అయితే జీ7 సభ్యదేశాల ఒత్తిడితో కెనడా తప్పనిసరి పరిస్థితిలో భారత్‌ను ఆహ్వానించింది. దీంతో మోదీ కెనడా వెళ్లడానికి సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఓ వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నారు. అతి చిన్న దేశంలోనూ పర్యటన షెడ్యూల్ ఖరారు చేసుకున్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2025 జూన్ 15-16న సైప్రస్‌ను సందర్శించారు, ఇది 23 సంవత్సరాల తర్వాత భారత ప్రధాని చేసిన తొలి పర్యటన. జీ7 శిఖరాగ్ర సమావేశానికి (జూన్ 15-17కెనడా) వెళ్లే మార్గంలో సైప్రస్‌లోనూ పర్యటించాలని నిర్ణయించుకున్నారు. అయితే ఈ సైప్రస్‌తో మనకు పెద్దగా వ్యాపార, సైకిన సంబంధాలు కూడా లేవు. కానీ, మోదీ ఈ దేశంలో పర్యటన ఖరారు చేసుకున్నారు. దీని వెనుక పెద్ద వ్యూహం ఉందన్న చర్చ జరుగుతోంది. టర్కీ-పాకిస్తాన్ ఐక్యతకు చెక్ పెట్టడానికి, టర్కీ శత్రు దేశాలైన సైప్రస్, గ్రీస్, ఆర్మేనియాతో మైత్రిని బలోపేతం చేయడానికి వ్యూహాత్మక చర్యగా నిలిచింది.2025 ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా టర్కీ పాకిస్తాన్‌కు సైనిక, రాజకీయ మద్దతు ఇచ్చింది. టర్కీ డ్రోన్ టెక్నాలజీ, ఆయుధ సరఫరాల ద్వారా పాకిస్తాన్‌తో సహకారాన్ని బలపరిచింది. ఈ నేపథ్యంలో, శత్రువుకు శత్రువు మిత్రుడు అన్నట్లుగా.. టర్కీతో విభేదాలున్న సైప్రస్, గ్రీస్, ఆర్మేనియాతో భారత్ సంబంధాలు రాజకీయంగా కీలకమయ్యాయి.మోదీ సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్‌తో చర్చలు జరుపుతారు. ఆర్థిక, వాణిజ్య, ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనామిక్ కారిడార్ (ఎఓఇఅ)పై దృష్టి సారించారు. ఎఓఇఅ, టర్కీ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా, సైప్రస్, గ్రీస్ ద్వారా యూరప్‌ను మధ్యప్రాచ్యంతో కలుపుతుంది. సైప్రస్ ఈ కారిడార్‌లో భాగస్వామ్యం టర్కీకి ఆర్థిక, రాజకీయ ఒత్తిడిని సృష్టిస్తుంది.టర్కీ శత్రు దేశాలతో మైత్రి..టర్కీకి సైప్రస్, గ్రీస్, ఆర్మేనియాతో దీర్ఘకాల విభేదాలున్నాయి. 1974 టర్కీ ఆక్రమణ తర్వాత ఉత్తర సైప్రస్ వివాదం కొనసాగుతోంది. భారత్ సైప్రస్ ఐక్యత, సార్వభౌమత్వానికి యూఎన్ తీర్మానాల ద్వారా మద్దతిస్తుంది.తూర్పు మధ్యధరా సముద్ర సరిహద్దులపై టర్కీ-గ్రీస్ వివాదాలున్నాయి. భారత్-గ్రీస్ సైనిక, ఆర్థిక సహకారం బలపడుతోంది, రక్షణ ఒప్పందాలు విస్తరిస్తున్నాయి. ఆర్మేనియా-అజర్‌బైజాన్ నాగోర్నో-కరాబాఖ్ వివాదంలో టర్కీ అజర్‌బైజాన్‌కు మద్దతిచ్చింది. భారత్ ఆర్మేనియాకు ఆయుధ సరఫరా, రాజకీయ మద్దతు ద్వారా టర్కీ ప్రభావాన్ని సమతుల్యం చేస్తోంది.రాజకీయ, అంతర్జాతీయ ప్రభావంసైప్రస్ 2026లో ఈయూ కౌన్సిల్ అధ్యక్షత వహించనుంది, ఇది భారత్-ఇయూ సంబంధాలను బలోపేతం చేస్తుంది. సైప్రస్ యూఎన్ సెక్యూరిటీ కౌన్సిల్ శాశ్వత సభ్యత్వం, కాశ్మీర్ విషయంలో భారత్‌కు మద్దతిచ్చింది. పహల్గామ్ దాడిని ఖండించి, ఇయూ స్థాయిలో సరిహద్దు ఉగ్రవాద వ్యతిరేక చర్చలను ప్రోత్సహించింది.లిమాసోల్‌లో మోదీ, క్రిస్టోడౌలిడెస్ వ్యాపార సమావేశంలో పాల్గొన్నారు, రెండు దేశాల వ్యాపారవేత్తలను కలిపారు. సైప్రస్ మోదీకి 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ మకరియోస్ ఎఎ' అవార్డు ప్రదానం చేసింది. సైప్రస్ విభజన రేఖ సందర్శన టర్కీకి రాజకీయ సందేశంగా నిలిచింది.మోదీ సైప్రస్ సందర్శన టర్కీ-పాకిస్తాన్ ఐక్యతకు చెక్ పెట్టడానికి, సైప్రస్, గ్రీస్, ఆర్మేనియాతో మైత్రిని బలోపేతం చేయడానికి వ్యూహాత్మక చర్య. ఎఓఇఅ, ఇయూ సహకారం ద్వారా భారత్ టర్కీ ప్రభావాన్ని సమతుల్యం చేస్తోంది. ఈ పర్యటన మధ్యప్రాచ్య, యూరప్‌లో భారత్ రాజకీయ, ఆర్థిక స్థానాన్ని బలపరిచింది.

## గ్యాస్ సమస్యతో సతమతం అవుతున్నారా .ఈ చిట్కాలు పాటించండి.

హైదరాబాద్ జూన్ 14;గ్యాస్ ట్రబుల్ సమస్య ప్రస్తుతం చాలా మందిని ఇబ్బందులకు గురి చేస్తోంది. ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వారికి మాత్రమే గ్యాస్ అధికంగా ఉత్పత్తి అయ్యేది. ఎందుకంటే వారు శారీరక శ్రమను తగ్గించేవారు కనుక. కానీ ఇప్పుడు అసలు శారీరక శ్రమ ఉండడం లేదు. దీంతో చిన్నారుల్లో సైతం గ్యాస్ ట్రబుల్ సమస్య వస్తోంది. మహిళలు కూడా పెద్ద ఎత్తున గ్యాస్ సమస్యతో సతమతం అవుతున్నారు. దీంతో నలుగురిలో ఉన్నప్పుడూ చాలా ఇబ్బంది పడుతున్నారు. అయితే గ్యాస్ ట్రబుల్ సమస్య తగ్గేందుకు చాలా మంది మెడికల్ స్టోర్‌కు వెళ్లి మందులను కొని తెచ్చి వేసుకుంటారు. కానీ ఆ అవసరం లేదు. పలు ఇంటి చిట్కాలను పాటిస్తే చాలు, గ్యాస్ సమస్య ఇట్టే తగ్గిపోతుంది. అందుకు గాను ఏం చేయాలో ఇప్పుడు చూద్దాం.గ్యాస్ సమస్య ఉన్నవారు భోజనం చేసిన అనంతరం కచ్చితంగా గుప్పెడు మోతాదులో సోంపు గింజలను నోట్లో వేసుకుని నమిలి తింటుండాలి. సోంపు గింజల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ గింజలు జీర్ణ వ్యవస్థలో అధికంగా ఉండే గ్యాస్‌ను సులభంగా బయటకు పంపుతాయి. జీర్ణాశయ కండరాలను ప్రశాంతంగా ఉండేలా చేస్తాయి. సోంపు గింజలను తినలేం అనుకుంటే వాటిని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను కూడా తాగవచ్చు. అయితే భోజనం చేసిన తరువాత 30 నిమిషాలు ఆగి ఈ నీళ్లను తాగాలి. అదే సోంపు గింజలు అయితే భోజనం చేసిన వెంటనే తినవచ్చు. ఇక అల్లం కూడా జీర్ణ సమస్యలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. భోజనానికి ముందు చిన్న అల్లం ముక్కను తినాలి. లేదా అల్లం రసం సేవించవచ్చు. భోజనం చేసిన తరువాత 30 నిమిషాలకు అయితే అల్లం వేసి మరిగించిన నీళ్లను తాగవచ్చు. దీంతో గ్యాస్ పోతుంది.గ్యాస్ సమస్యను తగ్గించడంలో వాము కూడా బాగానే పనిచేస్తుంది. వాములో థైమోల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. పురాతన కాలం నుంచి వామును జీర్ణ సమస్యలు తగ్గేందుకు ఉపయోగిస్తున్నారు. ఆయుర్వేదంలో వాముకు ఎంతగానో ప్రాధాన్యతను కల్పించారు. అర టీస్పూన్ వాము గింజలను భోజనం చేసిన తరువాత నేరుగా నోట్లో వేసుకుని నమిలి తింటుండాలి. వీలుంటే కాస్త నల్ల ఉప్పుతో కలిపి తినాలి. లేదా వాము గింజలను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. ఇలా చేసినా కూడా గ్యాస్ తగ్గిపోతుంది. జీలకర్ర కూడా గ్యాస్‌ను పూర్తిగా తగ్గిస్తుంది. జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో భోజనం చేసిన 30 నిమిషాల అనంతరం తాగుతుండాలి. జీలకర్ర నీళ్లను ఉదయం పరగడుపున లేదా రాత్రి నిద్రకు ముందు కూడా తాగవచ్చు. దీంతో కొవ్వు కరిగి బరువు కూడా తగ్గుతారు.పెప్పర్‌మింట్‌లో యాంటీ స్పాస్మోడిక్ గుణాలు ఉంటాయి. కనుక ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ముఖ్యంగా జీర్ణాశయ కండరాలు ప్రశాంతంగా మారేలా చేస్తుంది. దీంతో గ్యాస్ సులభంగా బయటకు పోతుంది. భోజనం చేసిన తరువాత 30 నిమిషాలు ఆగి ఒక కప్పు పెప్పర్‌మింట్ టీని సేవిస్తుండాలి. దీని వల్ల జీర్ణాశయంలో ఉండే అసౌకర్యం తొలగిపోతుంది. గ్యాస్ తగ్గుతుంది. అలాగే ఆహారంలో ఇంగువను చేర్చుకోవాలి.

## టీపీసీసీ ఛీఫ్ ను కలిసిన మంత్రి శ్రీహరి

హైదరాబాద్ జూన్ 14 గాంధీ భవన్ లో పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో మంత్రి వాకిటి శ్రీహరి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నాకు మంత్రి పదవి ఇచ్చినందుకు బాధ్యత గా నిర్వహిస్తా. నాకు మంత్రిగా అవకాశం ఇచ్చిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డికి,పీసీసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు జీవితాంతం రుణపడి ఉంటా. నేను చచ్చే వరకు ప్రజల్లో ఉండి, ప్రజలకు సేవ చేస్తా మక్తల్ ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు.రాహుల్ గాంధీ ఆలోచన మేరకే రాష్ట్రంలో కులగణన చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి. రాజాకీయల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తి పీసీసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. నేను మంత్రి కావడానికి బహబూబ్నగర్ ఎమ్మెల్యేలందరు సపోర్ట్ చేశారు...వారికి ప్రత్యేక ధన్యవాదాలని అన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం

చెన్నూరు జూన్ 14 మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామికి గజ్వెల్, సిద్దిపేట, కరీంనగర్, సుల్తానాబాద్, పెద్దకాల్వల, పెద్దపల్లి, గోదావరిఖని, ఇందారం, రసూలుపల్లి, జైపూర్, వద్ద కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా కాల్చి మంత్రికి ఘన స్వాగతం పలికారు.డీజే సప్పుళ్లు, బ్యాండ్ బాజా, డ్యాన్సు లతో భారీ గజమాలతో సత్కరించారు. వివేక్ మాట్లాడుతూ జైపూర్ మండల నాయకులు ఇంత ఘన స్వాగతం పలికినందుకు చాలా సంతోషం. ఎక్కడ కూడా అవినీతి లేకుండా అభివృద్ధి చేసానని గెలిపించారు. నేను ఎక్కడ కూడా అవకతవకలు లేకుండా, అక్రమాలు లేకుండా అభివృధి చేస్తాను. ఇసుక దందా బంద్ చేయాలని ఏదైతే మీరు కోరారు నేను బంద్ చూపించడం జరిగింది. అందుకే ఇక్కడ నాకు మైనింగ్ మంత్రిగా ఇవ్వడం జరిగింది. రేవంత్ రెడ్డి అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలని అన్నారు. ఇసుక రాయల్ ట్యాక్స్ తో అధిక నిధులతో అభివ్రుద్ది చేస్తాను. ప్రజా పాలనలో ఎక్కడ కూడా అన్యాయంగా అరెస్ట్ చేయడం లేదు గత ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేశారు. నేను ప్రతీ గ్రామానికి 50 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఫ్రీ బస్, 500 లకే గ్యాస్ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇస్తా అని మోసం చేసింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నానని అన్నారు.ప్రభుత్వం మనకు సన్న బియ్యం కూడా ఇవ్వడం జరుగుతుంది. నేను విద్య పైన దృష్టి పెట్టీ సోమనపల్లి గ్రామంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ జరుగుతున్నాయి. నేను ఎప్పుడూ మీతోనే ఉంటాను మీకోసమే పని చేస్తానని హామీ ఇస్తున్నానని అన్నారు.

## ఎమ్మెల్యే ఇంట్లో వ్యక్తి ఆత్మహత్య

యాదాద్రి,యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇంట్లో వ్యక్తిగత పనులు చేసే గంధమల్ల రవి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బీర్ల ఐలయ్య సొంత నివాసంలోని మూడో అంతస్తులో రేకుల షెడ్డుకు ఉరి వేసుకొని చనిపోయినట్లు అతని భార్య స్థానిక పోలీస్ స్టేషన్ లో చేసిన ఫిర్యాదులో పేర్కొంది. గత కొంత కాలంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబంతో కలిసి హైదరాబాదులోనే నివాసం ఉంటున్నారు. నియోజకవర్గానికి వచ్చినప్పుడు మాత్రమే ఈ ఇంటిని వాడుతున్నట్లు తెలుస్తుంది. ఇక గంధమల్ల రవికి భార్య ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. అయితే తన భర్త ఇంటి మీద ఆరు లక్షల రూపాయల రుణం తీసుకున్నాడని, నెల నెల చెల్లించాల్సిన ఈఎంఐ కట్టకపోవడంతో బ్యాంక్ వాళ్ళు ఇళ్లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. దాంతో రవి వారం రోజులుగా తాగుడుకు బానిసగా మారి . ఆత్మహత్యకు పాల్పడ్డట్లు మృతుడి భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొంది. ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇంట్లో పనిచేసే రవి మరణంపై అధికార బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో ఎమ్మెల్యే మీద వ్యతిరేక వ్యాఖ్యలు చేయడంపై.. స్థానిక కాంగ్రెస్ నేతలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ×

## నీట్ లో తెలుగోళ్లు దుమ్ము లేపేశారు

న్యూఢిల్లీ, జూన్ 14, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నీట్ యూజీ 2025 పరీక్ష ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి సత్తా చాటారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) అధికారులు ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు.వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 4వ తేదీన నీట్ యూజీ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇటీవల ప్రాథమిక కీ ని విడుదల చేసి, అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం ఎన్‌టీఏ తుది ఫలితాలను వెల్లడించింది. అభ్యర్థులు తమ స్కోర్ కార్డులను ఈమెయిల్ ద్వారా లేదా తమ వ్యక్తిగత లాగిన్ వివరాలతో అప్లికేషన్ నంబర్‌ను ఎంటర్ చేసి చూసుకోవచ్చని ఎన్‌టీఏ సూచించింది.ఈసారి ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. తెలంగాణ నుంచి ఏకంగా 41,584 మంది విద్యార్థులు నీట్‌లో అర్హత సాధించగా, ఆంధ్రప్రదేశ్ నుంచి 36,776 మంది ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణకు చెందిన కాకర్ల జీవన్ సాయికుమార్ జాతీయ స్థాయిలో 18వ ర్యాంకును కైవసం చేసుకోగా, షణ్ముఖ నిషాంత్ 37వ ర్యాంకు, మంగరి వరుణ్ 46వ ర్యాంకు, యండ్రపాటి షణ్ముఖ్ 48వ ర్యాంకు సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ నుంచి దర్బా కార్తీక్‌రామ్ 19వ ర్యాంకు, కొడవటి మోహిత్ శ్రీరామ్ 56వ ర్యాంకు సాధించి ప్రతిభ కనబరిచారు.దేశంలోని వివిధ వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్‌ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్‌ఎంఎస్ వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.

## లారీ ఆర్టీసీ బస్ ఢీ

ఖమ్మం,ఖమ్మం జిల్లాకామేపల్లి మండలం మద్రిగూడెం సమీపంలో ఆర్టీసీ బస్సు... సిమెంట్ యాష్ లారీ ఢీకొనడంతో ఇరువురు డ్రైవర్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. బస్ లోని ప్రయాణికులకు గాయాలైనాయి. వారిని చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించారు. ఇల్లందు మీదుగా కోదాడ వెళుతున్న లారీని ఖమ్మం నుండి ఇల్లందు వస్తున్న ఆర్టీసీబస్ ఢీకొట్టింది. లారీ ముందు ఉన్న వాహనాన్ని ఓవర్ టెక్ చేయబోయి ఆర్టీసీ బస్ ను ఢీ కొట్టాడు. లారీ డ్రైవర్, బస్ డ్రైవర్ లు ఇద్దరు క్యాబిన్ లో ఇరుక్కున్నారు. అతికష్టం మీద డ్రైవర్ల ను బయటకు తీసి చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల కు తరలించారు.

# గంటలతరబడి కంప్యూటర్ల ముందు కూర్చున్నారా? వెన్నెముక సమస్యలు, జాగ్రత

ఐటీ నిపుణులు, కంప్యూటర్ల ముందు ఎక్కువ గంటలు పనిచేసేవారు ఎక్కువశాతం వెన్నెముక సంబంధిత ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రధాన కారణం వీరు ఎక్కువ గంటలు కదలక మెదలక కంప్యూటర్ల ముందు కూర్చోవడం. ఈ ధోరణి ప్రత్యేకంగా టెక్ పరిశ్రమలో స్పష్టంగా కనిపిస్తుంది. అక్కడ ఉద్యోగులు తరచుగా



వారి డెస్క్‌ల వద్ద ఎక్కువ కాలం ఉండడం వల్ల తరచూ వారికి వెన్నునొప్పి, వెన్నెముక సంబంధిత సమస్యలు వేధిస్తాయి. వెన్నెముక సమస్యలతో ఉత్పాదకతపై ప్రభావం సర్వైకల్ స్పాండిలైటిస్ వంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. చాలామంది కంప్యూటర్ల ముందు లాప్టాప్ ల ముందు కూర్చుని పని ఎక్కువ గంటలు వాటి ముందు కూర్చోవడం వల్ల వారికి తెలియకుండానే తప్పుడు భంగిమలో కూర్చుంటారు. అలా కూర్చోవడం వల్ల వెన్నెముక పొజిషన్ తప్పుగా ప్రభావితమై ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. వెన్నెముక సమస్యలు శరీరంలో అనేక సమస్యలకు కారణమవుతాయి. వెన్నెముక సమస్యలు ఉత్పాదకతను కూడా ప్రభావితం చేస్తాయి. కంప్యూటర్లపై పని చేసేవారిలో వెన్నెముక సమస్యలు వెన్నెముక సమస్యలు ఉద్యోగుల ఏకాగ్రతను కూడా దెబ్బతీస్తాయి. వారి సామర్థ్యాన్ని తగ్గిస్తాయి. వారి ఆరోగ్యం పైన తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తాయి. అందుకే వెన్నెముక సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, ఐటీ పరిశ్రమలోనూ, కంప్యూటర్ల ముందు పని చేసే వారు ఎవరైనా సరే క్రమమైన విరామాలు తీసుకోవలసిన అవసరం ఉంది. అంతేకాదు కచ్చితంగా వ్యాయామాన్ని చేయాలి. ఉద్యోగుల ఆరోగ్యం కోసం కంపెనీల వెల్ నెస్ ప్రోగ్రామ్స్ వారు పని చేయడానికి కావలసిన వర్క్ స్టేషన్లను సరైన విధంగా ఏర్పాటు చేసుకోవడం కూడా వారిని ఈ సమస్యల నుంచి బయటపడేస్తుంది. ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. ఎక్సర్సైజ్, యోగా వంటివి వెన్నునొప్పి సమస్య నుంచి బయటపడడానికి దోహదం చేస్తాయి. కొన్ని కంపెనీలు తమ వద్ద పనిచేసే ఉద్యోగుల యొక్క సమస్యలను పరిష్కరించడం కోసం చర్యలు కూడా తీసుకుంటున్నాయి. వారు ఎర్గోనామిక్ ఫర్నిచర్ ను అందిస్తున్నారు. డేంజర్ అంతేకాదు పనిచేసే సమయంలో కూడా మధ్యలో బ్రేక్ తీసుకోవాలని ప్రోత్సహిస్తున్నారు. ఆరోగ్యానికి సంబంధించి వర్క్ షాప్ లను నిర్వహిస్తున్నారు. వెల్నెస్ ప్రోగ్రాం లను ఎక్కువగా నిర్వహిస్తూ వెన్నెముక సమస్యలను నివారించడానికి ప్రయత్నిస్తున్నారు. వెన్నెముక సమస్యలు రాకుండా పని స్థలంలో తీసుకోవలసిన ఆచరణల పైన అవగాహన కల్పిస్తున్నారు. ఈ ఆరోగ్య సమస్యలను పరిష్కరించడం ద్వారా మంచి ఉత్పాదకతను సాధించడంతో పాటు పనిచేసే వారి ఆరోగ్య రక్షణకు కూడా మేనేజ్మెంట్ లు దోహదం చేస్తున్నారు.

# కీళ్ళవాతం, గౌట్ నుండి కాపాడే, యూరిక్ యాసిడ్ తగ్గించే కూరగాయలు ఇవే

యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగితే కీళ్ళ వాతం, గౌట్ వంటి ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. భారతదేశంలో కొన్ని కూరగాయలు ఈ స్థాయిలను సమర్థవంతంగా నిర్వహించడంలో సహాయపడతాయి. మీ ఆహారంలో



ఆకుకూరలను, కూరగాయలను చేర్చడం ద్వారా యూరిక్ యాసిడ్ ను తగ్గించడంతో పాటు మరియు మెరుగైన ఆరోగ్యాన్ని ప్రోత్సహించవచ్చు. ఆకుకూరలు పాలకూర, మెంతికూర, తోటకూర పోషకాలతో నిండి యూరిన్ లు తక్కువగా ఉంటాయి. యూరిక్ యాసిడ్ స్థాయిలను నియంత్రించడానికి చూస్తున్న వారికి ఈ ఆకుకూరలు లాభదాయకంగా ఉంటాయి. అవి యూరిక్ యాసిడ్ ను తగ్గించడానికి దోహదం చేస్తాయి. మన శరీరానికి అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలను అందిస్తాయి. కీరదోస యూరిక్ యాసిడ్ ను తగ్గించడంలో కూరగాయలు ఎంతగానో ఉపయోగపడతాయి. యూరిక్ యాసిడ్ ను తగ్గించడంలో కీర దోసకాయ బాగా ఉపయోగపడుతుంది. కీర దోసకాయలో వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మీ శరీరం నుండి టాక్సిన్స్ ను తొలగించడానికి దోహదం చేస్తుంది. అంతేకాదు ఇందులో ఉండే నీటి మొత్తం యూరిక్ యాసిడ్ స్థాయిలను నియంత్రిస్తుంది. క్యారెట్లు యూరిక్ యాసిడ్ ను తగ్గించడంలో క్యారెట్ ఎంతో బాగా ఉపయోగపడుతుంది. క్యారెట్లు యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైబర్‌తో నిండి ఉంటాయి. అవి జీర్ణక్రియకు మద్దతు ఇస్తాయి ఆరోగ్యకరమైన యూరిక్ యాసిడ్ స్థాయిలను నిర్వహించడంలో సహాయపడతాయి. క్యారెట్లను ముడిగా లేదా వండిన రూపంలో తీసుకోవడం మీ ఆహారానికి సానుకూలంగా తోడ్పడవచ్చు. టమోటా టమోటాలు ప్యూరిన్లలో తక్కువగా మరియు విటమిన్ అలో ఎక్కువగా ఉంటాయి. ఇది యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అవి వివిధ వంటకాలలో చేర్చబడవచ్చు. తద్వారా వారి యూరిక్ యాసిడ్ తీసుకునే వారిని పర్యవేక్షించే వారికి అనువైన ఎంపిక అవుతుంది. ఖ కాకరకాయ కాకరకాయ దాని ఔషధ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. ఇది కాలేయాన్ని డిటాక్సిఫై చేయడంలో మరియు యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాకరకాయను ఆహారంలో చేర్చడం అధిక యూరిక్ యాసిడ్‌తో బాధపడుతున్న వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది బీన్స్ బీన్స్ ఫైబర్ యొక్క మంచి మూలకం. బీన్స్ యూరిక్ యాసిడ్ స్థాయిలను నిర్వహించడానికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది. రోజువారి ఆహారంలో బీన్స్ ను చేర్చుకోవడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయి నిర్వహణ సాధ్యపడుతుంది.

# రొమ్ము క్యాన్సర్ ప్రారంభ సంకేతాలు.. ముందే గుర్తిస్తే గండం గట్టెక్కినట్టే!

క్యాన్సర్ ఇది సమాజాన్ని పట్టిపీడిస్తున్న మహమ్మారి. ప్రస్తుతం సమాజాన్ని ముఖ్యంగా మహిళలను రొమ్ము క్యాన్సర్ వణికిస్తోంది. రొమ్ము క్యాన్సర్ ప్రారంభంలో నొప్పిలేని గడ్డ, చర్మం ఆకృతిలో మార్పులు, చనుమొనల నుంచి ద్రవరూపంలో ఉత్సర్గ, చనుమొన లోపలికి వెళ్లడం వంటి లక్షణాలతో ప్రారంభమవుతుంది. రొమ్ము క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా ఒక ముఖ్యమైన ఆరోగ్యసమస్య. ప్రారంభగుర్తింపు చికిత్స ఫలితాలను చాలా మెరుగుపరుస్తుంది. ప్రారంభంలో రొమ్ము క్యాన్సర్ ను గుర్తిస్తే, చికిత్స చేయగలిగితే ప్రాణాపాయం నుండి బయటపడవచ్చు. రొమ్ము క్యాన్సర్ కు సాధారణ ప్రారంభ సంకేతాలు రొమ్ము క్యాన్సర్ యొక్క ప్రారంభ సంకేతాలలో ఒకటి రొమ్ములో గడ్డ



ఏర్పడడం. అన్ని గడ్డలు క్యాన్సర్ కాదు, కానీ వాటిని ఆరోగ్య సంరక్షణ నిపుణుడిచే తనిఖీ చేయించుకోవడం అవసరం. ఇతర మార్పులు వాపు, చర్మం చికాకు కలిగించడం, లేదా గుంతలు పడటం వంటి లక్షణాలు కూడా ఒక్కోసారి రొమ్ము క్యాన్సర్ కు దారి తీయవచ్చు. ఈ లక్షణాలుంటే నిర్లక్ష్యం చెయ్యొద్దు రొమ్ము క్యాన్సర్ కు రొమ్ము పరిమాణం లేదా ఆకారంలో మార్పులు అంతర్గత సమస్యలను సూచించవచ్చు. అదనంగా, చనుమొనలలో మార్పులు, ఉదాహరణకు లోపలికి తిరగడం లేదా స్రవించడం వంటివి కనిపించడాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ఈ లక్షణాలు వెంటనే వైద్యునితో పరిశీలించుకుని కారణాలు తెలుసుకోవాల్సిందే. ఇవి కనిపిస్తే జాగ్రత్త రొమ్ములలో లేదా చనుమొనలలో ఎర్రగా మారినా లేదా పొడి చర్మం కనిపించినా రొమ్ము క్యాన్సర్ గా అనుమానించి వైద్యులను సంప్రదించాలి. ఏదైనా నిరంతర మార్పులను పర్యవేక్షించడం డాక్టర్‌ను సంప్రదించడం ముఖ్యం. రొమ్ము క్యాన్సర్ ప్రారంభ దశలో ఒక్కొక్కసారి గుర్తించబడదు. రొమ్ము స్వీయ పరీక్ష ద్వారా కొన్ని మార్పులను మీరు గమనించవచ్చు. ? వైద్యులను సంప్రదించండి అయితే మీరు వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. రొమ్ము క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే చికిత్స తగ్గించడం సులభం అవుతుంది. లేదంటే అది మీ ప్రాణాల మీదకు తెస్తుంది. కనుక అప్పుడప్పుడు క్యాన్సర్ విషయంలో పరీక్షలు చేయించుకోవడం ఆరు నెలలకు ఒకసారి మోమోగ్రామ్ చేయించుకోవడం ముఖ్యం.

# భరించలేని నోటి దుర్వాసన.. కారణాలివే.. తగ్గించుకోండిలా!

నోటి దుర్వాసన ఇది చాలా చిరాకు కలిగించే సమస్య. ఇది చాలా చిన్న సమస్య అనిపించినా, ఇది సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఇబ్బందికరంగా అనిపించే సమస్య. నోటి దుర్వాసన దంతాలను సరిగ్గా శుభ్రం చేయకపోవటం కారణంగా వస్తుంది. దంతాలను సరిగా శుభ్రం చేయకపోవటం కారణంగా నోట్లో చెడు బ్యాక్టీరియా తయారవుతుంది. అది నోటి దుర్వాసనకు కారణం అవుతుంది. ఇక చిగుళ్ళ సమస్యలు కూడా నోటి దుర్వాసనకు కూడా కారణం అవుతుంది. నోటి దుర్వాసన వీటి వల్లే తినే ఆహారం విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. కొన్ని రకాల ఆహారాలు కూడా నోటి దుర్వాసనకు కారణం అవుతుంది. వెల్లుల్లి, ఉల్లిపాయలు, కాఫీ, ఆల్కాహాల్ వంటివి కూడా నోటి దుర్వాసనకు కారణంగా చెప్పవచ్చు. నోట్లో లాలాజలం తక్కువగా ఉత్పత్తి అయినప్పుడు కూడా నోరు దుర్వాసన వస్తుంది, అంతేకాదు కొన్ని రకాల అనారోగ్య కారణాలు కూడా నోటి దుర్వాసనకు కారణం అవుతుంది. ఈ అనారోగ్య సమస్యలు ఉన్నా నోటి దుర్వాసన డయాబెటిస్, సైనస్ ఇన్ఫెక్షన్, గొంతు ఇన్ఫెక్షన్, జీర్ణ సమస్యలు, లేదా కొన్ని మందులు కూడా నోటి దుర్వాసనకు కారణం అవుతుంది. పొగతాగడం కూడా నోటి దుర్వాసనకు కారణం అవుతుంది. దంతాలకు సంబంధించిన సమస్యలు కూడా నోటి దుర్వాసనకు కారణం అవుతుంది. ఇక నోటి దుర్వాసనను తగ్గించటానికి ప్రతీ ఒక్కరూ రోజుకు రెండు సార్లు పళ్ళు తోముకోవాలి. నాలుకను క్లీన్ చేసుకోవాలి. తగినంత నీటిని తాగాలి. నోరు దుర్వాసన రావొద్దు అంటే ఇవి తినొద్దు నోరు ఆరోగ్యం కోసం చెక్కెర ఆహారాలను ఎక్కువ తీసుకోకండి. ఉల్లి, వెల్లుల్లి వంటి ఆహారాలను తీసుకుంటే నోరు దుర్వాసన



వస్తుంది కనుక జాగ్రత్త. నోరు పొడిబారకుండా నీరు తాగండి. లాలాజల ఉత్పత్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. నోటి ఆరోగ్యం కోసం ప్రతీ ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుడిని సంప్రదించాలి నోటి దుర్వాసన రాకుండా వైద్యులను సంప్రదించండి దంత సమస్యలు, చిగుళ్ళ సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించి చికిత్సలు తీసుకోవాలి. జీర్ణ సమస్యలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు అనుమానం ఉంటే కూడా నోటి దుర్వాసన వచ్చే అవకాశం ఉంటుంది. కనుక వైద్యులను సంప్రదించటం మంచిది. గమనిక: ఈ కథనంలో ఇవ్వబడిన వివరాలు ఆరోగ్య నిపుణుల సూచనలు మరియు ఇతర ఆరోగ్య సంబంధిత నివేదికల ప్రకారం అందించబడ్డాయి. ఇది కేవలం మీ అవగాహన కోసం మాత్రమే. ఆరోగ్యానికి సంబంధించిన సమస్యల విషయంలో నిర్ణయాలు తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం ఉత్తమం.

# గర్భిణీలు కొబ్బరి నీరు తాగితే ఏమౌతుందో తెలుసా..?



గర్భం దాల్చిన తర్వాత స్త్రీ శరీరంలో జరిగే మార్పులు, వాటికి అనుగుణంగా వచ్చే చిన్ని చిన్ని ఇబ్బందులను అధిగమించడానికి పోషకాలతో కూడిన ఆహారం, ద్రవాలు చాలా ముఖ్యం. ఇలాంటి సమయంలో ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన ద్రవాలలో ఒకటి – కొబ్బరి నీరు. కేవలం దాహాన్ని తీర్చడమే కాదు, ఇది గర్భధారణ సమయంలో తల్లికి, పెరుగుతున్న శిశువుకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. రోజూ కొబ్బరి నీరు తాగవచ్చా? గర్భధారణ సమయంలో రోజూ కొబ్బరి నీరు తాగడం చాలా సురక్షితమైనది, ఆరోగ్యకరమైనది కూడా. పోషకాహార నిపుణులు, వైద్యులు కూడా దీనిని సిఫార్సు చేస్తుంటారు. అయితే, మితంగా తీసుకోవడం ఎల్లప్పుడూ మంచిది. ' కొబ్బరి నీటి వల్ల కలిగే ప్రయోజనాలు: గర్భధారణ సమయంలో డీహైడ్రేషన్ సాధారణం. కొబ్బరి నీరు ఎలక్ట్రోలైట్స్ (పొటాషియం, సోడియం, కాల్షియం, మెగ్నీషియం) పుష్కలంగా ఉండటం వల్ల శరీరానికి అవసరమైన ద్రవాలను అందించి, హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. ఇది ముఖ్యంగా ఉదయం అలసట (మార్నింగ్ సిక్‌నెస్) సమయంలో చాలా ఉపశమనాన్ని ఇస్తుంది. గర్భిణులలో సాధారణంగా కనిపించే వికారం, వాంతులు తగ్గించడానికి కొబ్బరి నీరు అద్భుతంగా పనిచేస్తుంది. దీనిలోని సున్నితమైన రుచి, సహజమైన చక్కెరలు జీర్ణవ్యవస్థను ప్రశాంతంగా ఉంచుతాయి. కొబ్బరి నీరు ఆమ్లత్వాన్ని తగ్గించి, గుండెల్లో మంట, అజీర్తి వంటి సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. లారిక్ యాసిడ్ వంటి యాంటీవైరల్, యాంటీబాక్టీరియల్ గుణాలు కొబ్బరి నీటిలో ఉంటాయి, ఇవి తల్లి, బిడ్డ ఇద్దరికీ రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. కొబ్బరి నీటిలోని సహజ చక్కెరలు, విటమిన్లు గర్భిణులకు అవసరమైన శక్తిని అందించి, అలసటను తగ్గిస్తాయి. కొబ్బరి నీటిలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరిచి, గర్భధారణ సమయంలో సాధారణంగా వచ్చే మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. ఇది మూత్రపిండాల పనితీరును మెరుగుపరచి, మూత్రనాళ ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది.

# వాకింగ్ ఎంత సేపు చేయాలి.. అతిగా నడిస్తే ఏం జరుగుతుంది..!?


వాకింగ్. ఆరోగ్యంగా ఉండేందుకు అద్భుతమైన వ్యాయామ ప్రక్రియ. నిత్యం నడక చాలా రకాల అనారోగ్య సమస్యలను దూరం చేస్తుందని వైద్యులు సైతం స్పష్టం చేనస్తున్నారు. వయసు.. ఆరోగ్య సమస్యలను పరిగణలోకి తీసుకొని ఎంత సేపు నడవాలి.. ఎన్ని అడుగులు నడవాలి అనేది వైద్యులు సూచిస్తారు. సాధారణంగా 8,000 నుంచి 10,000 అడుగుల వరకు నడవడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు వస్తాయి. దీని వల్ల షుగర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి, గుండె సంబంధిత సమస్యలు అదుపులో ఉంటాయి. అయితే, అతిగా నడక కారణంగా సమస్యలు ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నడక అందరికీ మంచిదే. అయితే, అది పరిమితి మించనంత వరకే. వయసు.. ఆరోగ్య సమస్యల కు అనుగుణంగా రోజు ఎంత దూరం నడవాలి.. ఎన్ని అడుగులు నడవాలి అనేది వైద్యులు నిర్ధారణ చేస్తారు. దీనికి అనుగుణంగా ప్లానింగ్ చేసుకోవటం ఉత్తమం. నడక అందరికీ ఒకేలా వర్తించదు. మీ వయస్సు, ఆరోగ్యం, జీవనశైలి ఆధారంగా ఇది మారవచ్చు. శరీరం శక్తి మేరకు నడక పరిమితి ఉండాలి. కొత్తగా నడక ప్రారంభించిన వారు 30 నిమిషాలు నడిస్తే కొద్ది రోజులు కీళ్ల నొప్పులతో ఇబ్బంది పడతారు. అయితే, అలవాటు అయిన తరువాత సమస్యలు ఉండవు. శరీరం ఇచ్చే సంకేతాలకు అనుగుణంగా నడక కొనసాగించాలని నిపుణులు సూచిస్తున్నారు. వయసు తో పాటుగా శరీరంలో సమస్యలను సైతం పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. దాడులు, ప్రతిదాడులపై ఫస్ట్ రియాక్షన్..!" అధిక నడక వల్ల సమస్యలకు అవకాశం ఉంది. వయసు పెరిగిన వారికి ఎక్కువగా నడవడం వల్ల కీళ్లపై ఒత్తిడి పెరిగి సమస్యలు వస్తాయి. నడకకు వినియోగించే బూట్ల



విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. చెప్పులు.. చదును కాని ప్రాంతాల్లో నడక వలన కొత్త ఇబ్బందులు ఏర్పడుతాయి. శరీర శక్తికి మించి ఎక్కువగా నడిస్తే శరీరం అలసిపోయినట్లు అనిపించడం, చిన్న పని చేసినా శ్వాస తీసుకోవడం కష్టంగా అనిపించడం వంటి లక్షణాలు ఎక్కువగా నడుస్తున్నారని సూచిస్తాయి. నడక మనసుకు శాంతిని ఇవ్వగలిగే శక్తి ఉన్నా.. హద్దు మించి చేస్తే ఆందోళన, నిరాశ, కోపం వంటి భావోద్వేగాలు పెరిగే ఛాన్స్ ఉంటుందని నిపుణుల మాట. దీంతో.. కొత్తగా నడక ప్రారంభించే వారు ముందుగా కొద్ది రోజుల పాటు 15 నిమిషాలే నడవాలి. వారం తరువాత క్రమేణా పెంచుకుంటూ 30 నిమిషాల వేగవంతమైన నడవటం ఉత్తమం. దీంతో, నడక మంచిదే అయినా పరిమితులు మాత్రం తెలుసుకొని.. ముందుకు సాగాలని వైద్యులు సూచిస్తున్నారు.

# నడుం నొప్పిగా ఉంటే ఇలా చెయ్యండి... చాలా మంచి రిలీఫ్!

నడుం నొప్పి చాలా మందిని వేధించే సాధారణ సమస్య . సాధారణ సమస్య అయినప్పటికీ నడుము నొప్పి చాలా ఇబ్బంది పెడుతుంది. దీన్ని ప్రాథమికంగా ఇంటిలోనే కొన్ని చక్కటి చిట్కాలతో తగ్గించుకోవచ్చు . నడుమునొప్పి కోసం ఇంటి నివారణలు ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఈ చిట్కాలు సాధారణ నడుం నొప్పిని తగ్గించడానికి సహాయపడతాయి. నడుము నొప్పితో బాధపడేవారు ఎక్కువసేపు కూర్చోవడం, ఎక్కువసేపు నిల్చోవడం, ఎక్కువ సేపు పడుకోవడం వంటివి చెయ్యకూడదు. నడుం నొప్పి నుండి ఉపశమనం కలిగించే చిట్కాలు నడుము పైన ఎక్కువ ఒత్తిడి పెట్టకూడదు. అధిక ఒత్తిడి లేకుండా కొద్దిసేపు విశ్రాంతి తీసుకోవడం మంచిది. ఎక్కువసేపు మంచం మీద పడుకునే ఉండడం మానుకోవడం మంచిది. ఈ విధంగా చేయడం కండరాలను బలహీనపరిచి నడుము నొప్పిని మరింత ఎక్కువ అయ్యేలా చేస్తుంది. సౌకర్యవంతమైన భంగిమలో పడుకోవడం, మోకాళ్ళ కింద దిండు పెట్టుకొని వెనక్కి పడుకోవడం వంటివి చేస్తే కాస్త నడుం నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. నడుం నొప్పి తగ్గించే రిలీఫ్ విధానాలు ఇక నడుం నొప్పితో ఎక్కువ బాధ పడేవారు హీట్ ప్యాక్ లేదా ఐస్ ప్యాక్ పెట్టుకుంటే నడుము నొప్పి నుంచి కాస్త ఉపశమనం లభిస్తుంది. అంతేకాదు నడుము కండరాలకు ఉపశమనం కలిగించే ఎక్సర్సైజులు చేయడం కూడా మంచిది. కూర్చున్నప్పుడు లేదా నిలుచున్నప్పుడు నడుము భంగిమ సరైన విధంగా ఉండేలా చూసుకోవడం కూడా నడుము నొప్పి నుంచి రిలీఫ్ ఇస్తుంది. మసాజ్ లతో నడుం నొప్పి నుండి ఉపశమనం నడుం భాగంలో తేలికపాటి మసాజ్ లు చేసుకోవడం వల్ల కూడా కండరాల నొప్పి సడలి నడుము నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.




# జూన్ 22న జననాయగన్ గ్లింప్స్ విడుదల




తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి తాజాగా ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. మరో 8 రోజుల్లో విజయ్ పుట్టినరోజు రాబోతుంది. ఈ సందర్భంగా అభిమానుల కోసం మేకర్స్ భారీ సర్‌ప్రైజ్ ప్లాన్ చేసినట్లు– తెలుస్తుంది. జూన్ 22న జననాయగన్ ఫస్ట్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేస్తున్నట్లు– సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మిస్తుంది. పూజ హెగ్దేతో పాటు– ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమాను జనవరి 09 2026న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు– చిత్రబృందం ఇప్పటికే వెల్లడించింది.



# పక్కింటి అమ్మాయిలా భగత్ సింగ్ ప్రేయసి



పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతోన్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జోరుగా జరుగుతోంది. ఈ చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. ఇక మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ఇక ఇందులో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె క్యారెక్టర్ నెవ్వర్ బిఫోర్ అనేలా పక్కింటి అమ్మాయి తరహాలో ఆకట్టుకుంటుందని సమాచారం. అయితే జూన్ 14న శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా మూవీ టీం ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఆ పోస్టర్‌లో ఆమె ఆరెంజ్ చుడిదార్ డ్రెస్‌లో, చేతిలో కాఫీ కప్ పట్టుకుని రిలాక్స్ అవుతున్న స్టైల్‌లో కనిపించింది. ఈ లుక్ ఫ్యాన్స్‌ను చాలా ఆకట్టుకుంది. అలాగే ఈ పోస్టర్‌తో శ్రీలీల అభిమానులు ఫుల్ ఖుష్ అయ్యారు. సినిమాలో ఆమె పాత్ర ఎలా ఉంటుందా అన్న ఆసక్తి పెరిగింది. పవన్ కళ్యాణ్‌తో ఆమె కెమిస్ట్రీ థియేటర్స్‌లో ఎలా ఉంటుంది అనే విషయంపై అందరూ ఎదురుచూస్తున్నారు. ఇక డీఎస్పీ సంగీతం, హరీష్ శంకర్ టేకింగ్ సినిమాకు బలాన్ని ఇస్తాయని టాక్. శ్రీలీల సెట్స్‌పై చాలా చురుకుగా ఉంటుందని టీం చెబుతోంది. టీం అందరితో కలిసిమెలిసి ఉంటూ, ఎప్పుడూ ఎనర్జిటిక్‌గా కనిపిస్తుందని మెచ్చుకుంటున్నారు. ఆమె పనితనంతో దర్శకుడు, నిర్మాతల ప్రశంసలు పొందిందట. ఈ బర్త్‌డే సందర్భంగా శ్రీలీలకు టీమ్ ఈ విధంగా శుభాకాంక్షలు తెలిపింది. ఇక ఈమధ్య కాలంలో కాస్త స్లో అయినప్పటికీ ఈ సినిమా శ్రీలీల కెరీర్‌కి ఒక మంచి అవకాశమని అంటున్నారు. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కూడా ఆమెపై ఆసక్తిగా ఉన్నారు. ఈ సినిమా విజయవంతం అయితే, శ్రీలీలకి ఫాలోయింగ్ మరింత పెరిగే ఛాన్స్ ఉంది. సినిమా రిలీజైన తర్వాత ప్రేక్షకుల స్పందన ఎలా ఉంటుందో చూడాలి. మరోవైపు శ్రీలీల రవితేజ మాస్ జాతర సినిమాతో పాటు అఖిల్ తో లెనిన్ అనే సినిమాతో బిజీగా ఉంది. తమిళంలో కూడా రెండు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక బాలీవుడ్ లో కూడా అవకాశాలు పెరిగే విధంగా అడుగులు వేస్తోంది. ఆశికి 3లో కార్తిక్ ఆర్యన్ కు జోడిగా నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక అమ్మడికి రానున్న రోజుల్లో ఎలాంటి అవకాశాలు అందుతాయో చూడాలి.

# ఫస్ట్ అల్లు అరవింద్.. సెకండ్ సురేష్ బాబు!



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో రీసెంట్ గా ఎలాంటి పరిణామాలు నెలకొన్నాయో అందరికీ తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం ఏర్పాటై ఏడాది దాటినా సీఎం చంద్రబాబు నాయుడిని టాలీవుడ్ నుంచి సినీ ప్రముఖులు వెళ్లి కలవకపోవడం ఇటీవల చర్చనీయాంశంగా మారింది. దీంతో డిప్యూటీ సాబ్ పవన్ కళ్యాణ్ తీవ్రంగా మండిపడ్డారు. తమకు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ ను అదే విధంగా స్వీకరిస్తానని పవన్ తెలిపారు. ఇకపై తనను ఎవరూ వ్యక్తిగతంగా కలవొద్దని తెలిపారు. ఏం ఉన్నా ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే సంప్రదించాలని వెల్లడించారు. తన సొంత చిత్రమైనా సరే అదే జరగాలని ఆదేశించారు. రీసెంట్ గా పవన్ హరిహర వీరమల్లు మేకర్స్ అలాగే చేసిన విషయం తెలిసిందే. అయితే పవన్ సీరియస్ అయిన తర్వాత పలువురు నిర్మాతలు స్పందించారు. ఆయన సూచనలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు సీఎం చంద్రబాబుతో కొంత మంది సినీ ప్రముఖులు భేటీ అవ్వాలని ఇటీవల నిర్ణయించారు. జూన్ 15వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఆ సమావేశం జరగనుంది. సినీ పరిశ్రమ అభివృద్ధి, ఇటీవల పరిణామాలపై చర్చ జరగనుండగా.. సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ సారథ్యం వహించనున్నారని సమాచారం. అదే సమయంలో సమావేశానికి ఎవరెవరు వస్తున్నారని రీసెంట్ గా యాక్టివ్ ప్రొడ్యూసర్స్ గిల్డ్ వాట్సాప్ గ్రూప్ లో నిర్మాత సుప్రియ రీసెంట్ గా మెసేజ్ చేశారని టాక్ వినిపిస్తోంది. ఆ మెసేజ్ పెట్టిన వెంటనే ఫస్ట్ రెస్పాండ్ అయిన ఇద్దరు నిర్మాతలు అల్లు అరవింద్, సురేష్ బాబు అని టాక్. దీంతో ఒక్కసారిగా గ్రూప్ లో ఉన్నవాళ్లు షాక్ అయ్యారని తెలుస్తోంది. అందుకు రీజన్.. వారు ఎప్పుడూ ఆ గ్రూప్ లో ఏ మెసేజ్ పెట్టినా అంత వేగంగా రెస్పాండ్ అవ్వరట. ఎప్పుడో ఏదో సందర్భంలో రిప్లై ఇస్తుంటారని సమాచారం. ఇప్పుడు మాత్రం వెంటనే రెస్పాండ్ అవ్వడంతో అంతా డిస్కస్ చేసుకుంటున్నారని తెలుస్తోంది. ఇక్కడ మరో పాయింట్ ఏంటంటే.. అది యాక్టివ్ ప్రొడ్యూసర్స్ గ్రూప్ కదా.. సురేష్ బాబు సినిమాలు నిర్మించడం ఆపేసి చాలా కాలం అయింది. కానీ ఇప్పటికీ ఆయన ఆ గ్రూప్ లో ఉన్నారన్నమాట. అల్లు అరవింద్ మాత్రం ప్రస్తుతం గీతా ఆర్ట్స్, గీతా ఆర్ట్స్ 2 బ్యానర్లపై సినిమాలు నిర్మిస్తున్నారు. అలా ఈ వార్త ద్వారా వీరిద్దరూ సీఎం మీట్ కు వెళ్తున్నారని క్లారిటీ వచ్చేసింది.

# కొరటాల 'దేవర 2' ఇప్పట్లో కష్టమేనా?

: రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా మూవీ ఆర్ఆర్ఆర్ ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ఏ స్థాయి సంచలనాలు సృష్టించిందో అందరికి తెలిసిందే. ఇండియన్ సినిమాకు తొలి ఆస్కార్‌ని అందించి ప్రపంచ యవనికపై ఇండియా గొప్పదనాన్ని సగర్వంగా చాటి చిరత్ర సృష్టించింది. ఈ సినిమాతో ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లకు వరల్డ్ వైడ్‌గా పాపులారిటీ దక్కిన విషయం తెలిసిందే. ఈ మూవీ తరువాత ఏర్పడిన క్రేజ్‌ని దృష్టిలో



పెట్టుకుని ఎన్టీఆర్, చరణ్ సినిమాలు ఎంచుకుంటున్నారు. చరణ్ 'గేమ్ ఛేంజర్ చేస్తే, ఎన్టీఆర్ 'దేవర' చేయడం తెలిసిందే. ప్రస్తుతం వరుస పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లతో ఎన్టీఆర్ ఫుల్ బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం బాలీవుడ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2'లో నటిస్తున్న ఎన్టీఆర్ దీని షూటింగ్ పూర్తయి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతుండటంతో ప్రశాంత్ నీల్ సినిమాని పట్టాలెక్కించాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా నడుస్తోంది. ఈ మూవీని 2026లో ప్రేక్షకుల ముందుకు భారీ స్థాయిలో తీసుకురాబోతున్నారు. దీని తరువాత 'జైలర్' ఫేమ్ నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్‌లో ఎన్టీఆర్ ఓ భారీ సినిమా చేయబోతున్నాడు. ప్రస్తుతం 'జైలర్ 2' పనుల్లో బిజీగా ఉన్న నెల్సన్ ఈ ప్రాజెక్ట్ తరువాత ఎన్టీఆర్ తో చేయబోయే మూవీని 2027లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నాడు. దీని తరువాత అంటే 2028లో త్రివిక్రమ్‌తో చేయబోతున్న మైథలాజికల్ యాక్షన్ డ్రామా ఉంటుంది. ఇలా 2026 నుంచి 2028 వరకు ఎన్టీఆర్ వరుస ప్రాజెక్ట్‌లతో బిజీ బిజీగా గడిపేయబోతున్నాడు. ంశ్రీబనీ ఖీవజీట – ఆ సినిమా గొడవ ఇంకా సద్దుమణగలేదు..! మరి ఈ నేపథ్యంలో కొరటాల శివ 'దేవర 2' పరిస్థితేంటనే టాక్ వినిపిస్తోంది. 2026 నుంచి 2028 వరకు ఎన్టీఆర్ డైరీ ఖాళీ లేకపోవడంతో ఇప్పట్లో కొరటాల శివ 'దేవర 2' పట్టాలెక్కడం కష్టమనే వాదన వినిపిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ల మధ్య ఎన్టీఆర్‌కు 'దేవర2' కోసం డేట్స్ కేటాయించే పరిస్థితి లేదు. దీంతో ఈ సీక్వెల్ ఇప్పట్లో సెట్స్ పైకి వచ్చే అవకాశం లేదని, దీని కోసం కొరటాల నాలుగేళ్లు ఆగక తప్పదని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.

# మేఘాలు చెప్పిన ప్రేమ కథ..

నరేష్ అగస్త్య, రుబియా ఖాతూన్ జంటగా నటిస్తున్న 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' సినిమా మీద మంచి పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతోంది. టీజర్‌తోనే ఆకట్టుకున్న ఈ సినిమా మ్యూజికల్ లవ్ స్టోరీగా వస్తోంది. ఇక సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా వచ్చిన 'సౌండ్ ఆఫ్ లవ్' అనే పాట అందరినీ ఆకర్షిస్తోంది. ఈ పాటకు జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందించగా, రెహ్మాన్ రాసిన లిరిక్స్ చక్కగా కలిసిపోయాయి. అలాగే ఎస్పీబీ చరణ్, శశాతి రూపతి పాడిన గానం చాలా ఫీల్ ఇచ్చేలా ఉంది. మ్యూజిక్ కూడా సింపుల్‌గా ఎమోషనల్ టచ్ తో ఉంది. ప్రేమలో ఉండే భావాలను ఈ పాట బాగా హైలెట్ చేస్తోంది. ఇక పాటలో నరేష్, రుబియా జంటగా కనిపించారు. వీరి మధ్య కెమిస్ట్రీ చాలా నేచురల్‌గా కనిపించింది. రుబియా ట్రెండీ ఎండు కలర్ డ్రెస్సులో ఉండగా, నరేష్ కూల్ లుక్‌లో కనిపించడం ఆకర్షణీయంగా ఉంది. వీరి మధ్య ఉన్న భావోద్వేగాలు ఈ పాటకు మరింత బలాన్నిచ్చాయి. సినిమాకి విపిన్ రచయితగా, దర్శకుడిగా పనిచేస్తున్నారు. ఇక ఉమా దేవి కోటా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సినిమాలో రాధికా శరత్‌కుమార్, ఆమని వంటి సీనియర్ నటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వీరి అభినయం కూడా కథలో బాగా సహాయపడుతుందని అంచనా. 'సౌండ్ ఆఫ్ లవ్' పాట సినిమాపై అంచనాలను ఇంకా పెంచింది. ఈ సినిమా రిలీజ్ డేట్‌ను త్వరలో ప్రకటించనున్నట్టు మేకర్స్ చెప్పారు. ప్రేమ కథల్ని ఇష్టపడే ప్రేక్షకులకు ఇది మంచి అనుభవాన్ని అందించబోతుందని అంటున్నారు. మొత్తంగా ఈ పాటతో సినిమాపై మంచి క్రేజ్ వచ్చింది. జస్టిన్ సంగీతం, విపిన్ దర్శకత్వం కలిపి ఈ చిత్రాన్ని ప్రత్యేకంగా మార్చే అవకాశముంది. నరేష్ అగస్త్య, రుబియా ఖాతూన్ లవ్ జంటగా మంచి గుర్తింపు తెచ్చుకోవచ్చు. ఇక థియేటర్‌లో ఈ ప్రేమ ప్రయాణం ఎలాంటి మేజిక్ చేస్తుందో చూడాలి.



## మాహిళలపై గౌరవం లేని జగన్ - పగో జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి




నర్సాపురం జూన్ 14:పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి అధ్యక్షతన భీమవరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో కూటమి మహిళ సమావేశాన్ని నిర్వహించారు.సమావేశంలో డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూవైసిపి అధ్యక్షుడు మరియు సజ్జల గోపాలకృష్ణారెడ్డి ఇతర వైసిపి నేతలు, వారి సొంత మీడియా ప్రేరేపిత వ్యక్తులు ఆంధ్రుల కలల రాజధాని అమరావతిపై, మన మహిళలపై చేస్తున్న అవమానకర వ్యాఖ్యలు, అభూత కల్పనలతో, అసత్యాలతో, అసహ్యకర, జుగుప్సాకరమైన వ్యాఖ్యానాలతో, తీవ్ర మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఈ సంఘటనపై రాష్ట్ర మహిళలంతా ఆవేదన ఆందోళనకు గురయ్యామని కొమ్మినేనికి సుప్రీంకోర్టులో కండిషన్ బెయిల్ మంజూరైన దానిపై జగన్ సత్యమేవ జయతే అని కామెంట్ పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు.టిడిపి డ్వాక్రా అంగన్వాడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరగాని నారాయణమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మరియు అమరావతి రాజధాని ప్రతిష్టను, ఔనిత్యాన్ని మంటగలుపుతూ కొనసాగిస్తున్న వైసీపీ ఉన్మదులను న్యాయపరంగా అత్యంత కఠినంగా శిక్షించాలని కోరుతున్నామన్నారు.టిడిపి రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి మాదాసు కనకదుర్గ మాట్లాడుతూ మహిళల ఆత్మ అభిమానాన్ని,గౌరవాన్ని పరిరక్షించుకోవడానికి, రాజధాని మరియు ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి పరిరక్షణకు రాష్ట్రంలోని మహిళలందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.జనసేన వీర మహిళ అధికార ప్రతినిధి బందారు శ్యామల మాట్లాడుతూ ఏపీ మహిళలంటే జగన్ కి ఎటువంటి గౌరవం లేదని సొంత తల్లిని చెల్లిని గెంటేసినోడికి మహిళల ఆత్మగౌరవం విలువ ఏం తెలుస్తుందని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రజలు తలదించుకుండేలా మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై వైసిపి ఇప్పటివరకు ఖండించలేదని విమర్శించారు.జనసేన వీర మహిళలు ఎంపీటీసీ ఇందిరా వార్డ్ మెంబర్ అండి ఆకుల మౌనిక టిడిపి మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు సయ్యద్ నసీమా బేగం టిడిపి జనసేన బీజేపీ కుటమి మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రిబుల్ ఎఫ్ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో ఎఫ్. ఐ. టి. యు. విజయం



తాడేపల్లిగూడెం జూన్14: పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం త్రిబుల్ ఎఫ్ పరిశ్రమలో ప్రభుత్వ కార్మిక శాఖ నిర్వహించిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఎఫ్ఐటియు అనుబంధ కార్మిక సంఘం త్రిబుల్ ఎఫ్ ఎంప్లాయిస్ అండ్ స్టాఫ్ యూనియన్ కాగడా గుర్తుపై పోటీ చేసి సిఐటియు అనుబంధ సంఘం పై 12 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించింది. నీతి నిజాయితీ, త్యాగశీలత గల ఎఫ్ ఐ టి యు నాయకత్వం యొక్క విధానాలను సేవలను గుర్తించి ఈ గుర్తింపు యూనియన్ బాధ్యతను అప్పగించినందుకు త్రిబుల్ ఎఫ్ కార్మిక సోదరులందరికీ ఎఫ్ ఐ టి యు యూనియన్ గౌరవాధ్యక్షులు సిహెచ్ఎస్ఎన్ మూర్తి, అధ్యక్షుడు బి భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి సిహెచ్ అప్పనపల్లి, ప్రసాద్ తదితర నాయకులు తమ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన యాజమాన్యం వారికి, కార్మిక శాఖ అధికారులకూ, పోలీసు అధికారులకు అందరికీ వారు ధన్యవాదాలు తెలిపారు. మద్దతు ఇచ్చిన రైస్ మిల్ కార్మికుల సంఘానికి, గొడౌన్ కార్మికుల సంఘానికి, ఇతర ఎఫ్ఐటియు అనుబంధ సంఘాల నాయకులకు వారు ధన్యవాదాలు తెలిపారు. కార్మికులందరినీ ఒక త్రాటి మీద నడిపించి, పరిశ్రమ అభివృద్ధికి, కార్మికుల హక్కులను, ప్రయోజనాలను కాపాడుకోవటానికి, వారు శ్రమకు తగ్గ ఫలితాన్ని పొందటానికి ఎఫ్ఐటియు యూనియన్ చిత్తశుద్ధితో, అంకితం భావంతో అమరులు కామ్రేడ్స్ వుప్పులూరి సుబ్బారావు, కె.ఎస్.సి.బోస్ బాటలో కృషిచేస్తామని నాయకులు తెలిపారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండిఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం

అద్దంకి జూన్ 14 రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలోప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా ఇప్పటి వరకు 30 సార్లు రక్తదానం చేసిన సీనియర్ రొటేరియన్ నాగినేని రామకృష్ణకు స్థానిక గీతా మందిరంలో ఘనంగా సన్మానం చేసినారు.ఈ సందర్భంగా డాక్టర్ కావూరి రఘు చంద్ మాట్లాడుతూ రక్తదానం మీద ప్రజలు అపోహలు వీడి, ఆరోగ్యంగా ఉన్న ప్రతి వారు సంవత్సరానికి రెండు మూడు సార్లు అయినా రక్తం ఇవ్వవచ్చునని, ఇస్తే ఇచ్చిన దాతకు కూడా మంచి ఫలితం  ఉంటుందని అన్నారు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ రక్త దానం చేస్తే, ప్రాణదానం చేసి నట్లేనని రక్తదాతలు అపోహలు వీడి ముందుకు రావాలని కోరారు.నాగినేని రామకృష్ణ మాట్లాడుతూ తాను గత 30 సంవత్సరాలు నుండి రక్తదానం చేస్తున్నానని, తన ఆరోగ్య రహస్యం రక్త దానమే నని,  అని అందరూ రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## రాఘవేంద్ర స్వామి మఠం కార్యక్రమాల విషయంలో సైబర్ నేరగాళ్ల బారిన పడకండి

మంత్రాలయం(విజయ సారథి): మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం పూజా కార్యక్రమాలు, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భక్తులను మోసగించుటకు ఫేస్బుక్, ఆన్లైన్లో మోసాలకు పాల్పడుతున్న వారి విషయంలో జాగ్రత్తలు పాటించాలని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని మఠం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.కలియుగ కల్పతరు కామధేనువుగా పిలువబడే శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం మంత్రాలయంలో ఉందని మీకు బాగా తెలుసు మరియు శ్రీ రాఘవేంద్ర స్వామి మరియు శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం యొక్క పీఠాధిపతి ఆశీస్సుల కోసం ప్రతిరోజూ వేలాది మంది భక్తులు ఈ మందిరాన్ని సందర్శిస్తారు. 1671 సంవత్సరంలో బృందావనం (సమాధి)లోకి సజీవంగా ప్రవేశించిన శ్రీ రాఘవేంద్ర స్వామి నేటికీ భక్తులను ఆశీర్వదిస్తున్నారు.శ్రీ రాఘవేంద్ర స్వామి అద్భుతాల ప్రభావాన్ని భక్తులపై పరిశీలిస్తే, ప్రపంచవ్యాప్తంగా అనేక మంది దుర్మార్గులు శ్రీ రాఘవేంద్ర స్వామి పేరుతో భక్తులను దోపిడీ చేస్తున్నారు, వారి కష్టాల పరిష్కారం కోసం ప్రత్యేక పూజలు/ఆచారాలు మొదలైనవి నిర్వహిస్తామని మరియు పూజ తర్వాత పరిమళ ప్రసాదం, పదోదకం (పవిత్ర జలం), మంత్రక్షత (పవిత్ర బియ్యం) పంపుతామని చెబుతున్నారు. వారు మఠం పేరును వారు మఠం పేరును ఉపయోగించి లేదా శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం యొక్క ప్రత్యేకమైన ఆస్తులైన ప్రసాదం, పడోదకం మొదలైన వాటిని పంపుతున్నామని చెబుతూ భక్తుల నుండి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నారు.ఇప్పుడు మళ్ళీ, శ్రీ రాఘవేంద్ర మంత్ర మందిరం పేరుతో సోషల్ మీడియాలో ఒక విజ్ఞప్తిని భక్తులలో వ్యాపిస్తోంది, వారు 48 రోజుల పాటు కొన్ని ప్రత్యేక పూజ అఖండ మండలోత్సవాలను నిర్వహిస్తామని మరియు 8861983526 ఫోన్పే లేదా గూగుల్పే ద్వారా డబ్బు పంపమని అభ్యర్థిస్తున్నారు. ఇంకా వారు పూజ తర్వాత పరిమళ ప్రసాదం, పడోదకం మరియు మంత్రక్షతను పంపుతామని కూడా ఆ పోస్ట్లో చెబుతున్నారు. మా మఠం విషయానికొస్తే, అటువంటి పూజలు నిర్వహించడానికి లేదా పరిమళ ప్రసాదం మొదలైనవి పంపడానికి డబ్బు వసూలు చేయడానికి మేము ఏ వ్యక్తి/సంస్థకు అధికారం ఇవ్వలేదు.గతంలో కూడా, అనేక మంది దుండగులు పరిమళ ప్రసాదం పేరుతో డబ్బు వసూలు చేయడానికి ప్రయత్నించారు, దీని కోసం మేము ఫిర్యాదు చేసాము. మా ఫిర్యాదులు ఉన్నప్పటికీ, దుర్మార్గులు మఠం, ప్రసాదం, మంత్రక్షత మొదలైన వాటి పేరును ఉపయోగించి భక్తులను మోసం చేయడానికి పదే పదే ప్రయత్నిస్తున్నారు. కాబట్టి, భక్తులకు ఇందుమూలంగా తెలియజేయబడుతున్నది మరియు అటువంటి దుర్మార్గపు ప్రకటనలకు ఎటువంటి చెల్లింపులు చేయవద్దని హెచ్చరిస్తున్నాము. మీకు అలాంటి సంఘటనలు ఏవైనా ఎదురైతే దయచేసి వారిపై ఫిర్యాదు చేయండి.ముఖ్య గమనిక: శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం, మంత్రాలయం కోసం గదులు లేదా సేవలను బుక్ చేసుకోవడానికి మరియు విరాళాలు సేకరించడానికి మేము ఏ వ్యక్తి/ఏజెన్సీకి అధికారం ఇవ్వలేదు/ఔట్ సోర్స్ చేయలేదు.

## సంక్షేమ పథకాల విషయంలో ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.. మంత్రి టీజీ భరత్

**నలుగురు పిల్లలు ఉన్నవారికి తల్లికి వందనం డబ్బులు అందాయి మంత్రి టీజీ భరత్**

**సమస్యలు తెలుసుకునేందుకే వార్డు పర్యటన: రాష్ట్ర మంత్రి టీజీ భరత్**

**ధర్మపేటలో పర్యటించిన మంత్రి టీజీ భరత్**

కర్నూలు(విజయ సారథి):క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు వార్డు పర్యటన చేపట్టినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ తెలిపారు. నగరంలోని ధర్మపేటలో మంత్రి టీజీ భరత్ వార్డు పర్యటన చేపట్టారు. ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకోవడంతోపాటు వెంటనే అక్కడ ఉన్న మున్సిపల్ అధికారులకు వీటిని పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజల సమస్యలు తెలుస్తాయని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అధికారులను వెంటబెట్టుకుని అవకాశం ఉన్నప్పుడల్లా నగరంలో పర్యటిస్తున్నానని చెప్పారు. మురుగు కాలువలు, విద్యుత్ స్తంభాల సమస్యలు ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని ఆయన తెలిపారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని అన్నారు. ఇళ్ల పట్టాల సమస్యలపై తగిన విధంగా ముందుకు వెళతామన్నారు. సంక్షేమ పథకాల విషయంలో ప్రజలు పూర్తిగా సంతృప్తిని వ్యక్తం చేసినట్లు మంత్రి తెలిపారు. ముగ్గురు, నలుగురు పిల్లలు ఉన్నవారికి అందరికి తల్లికి వందనం డబ్బులు అందాయని మహిళలు చెప్పారని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడి విజన్లో భాగంగా నగరాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, వార్డు ఇన్చార్జీలు, అధికారులు, బూత్ ఇంఛార్జీలు పాల్గొన్నారు.



## మదనపల్లె బెంగళూరు బస్టాండ్ లో డ్రైనేజీని పరిశీలించి ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**త్వరగా పూర్తిచేయాలని మునిసిపల్ అధికారులకు ఆదేశాలు,**

మదనపల్లె(విజయ సారథి):మదనపల్లె టౌన్ బెంగళూరు బస్టాండ్ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా అక్కడి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. మునిసిపల్ కమిషనర్ ప్రమీలతోపాటు, అక్కడి ఇంజనీర్లతో మాట్లాడిన ఎమ్మెల్యే, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.డ్రైనేజీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూచించారు. తాను స్వయంగా పనుల పురోగతిని సమీక్షిస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఏ విధంగానైనా విళంబం జరగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టౌన్ బ్యాంక్ డైరెక్టర్ నాదెళ్ల శివన్న, యస్.ఆర్. షంషీర్, కలకడ వేణుగోపాల్, వినోద్ కుమార్, పటాస్ బాబా, దాదూ, జాన్ బాబు, జెసీబీ వేణు, జేసీబీ మధు, సీతకు యుగంధర్, మాజీ జిల్లా యువత కార్యదర్శి యల్లంకి అశోక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.ప్రాంత ప్రజల నుండి కూడా అధికారులకు పలు సూచనలు అందాయి. డ్రైనేజీ పనులను వేగంగా పూర్తి చేసి వర్షాకాలంలో ఊహించదగిన ఇబ్బందులను నివారించాలని కోరారు. కార్యక్రమం ముగింపులో ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే తన ప్రథమ లక్ష్యమని, ప్రతి సమస్యను సమర్థంగా పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంది

మెదటిపేజీ తరువాయి...

చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరినీ చదివించడానికి ఒక్కొకరికి 15 వేల రూపాయల వంతున నిధులు జమ చేయడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఎంత కష్టంలో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు అందించే కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. ఈ నెలలోనే మాట ఇచ్చిన ప్రకారం రైతులకు 20 వేల రూపాయలను అందించే కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూ.6000 ఉండగా రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ 14000 రూపాయలు మూడు దఫాలుగా ఇచ్చే నేపథ్యంలో మొదటి దశ డబ్బును ఈ నెలలో ఇస్తున్నాం అని తెలిపారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరుగుతుందని అని తెలిపారు. అన్నా క్యాంటీన్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పట్టణాలలోని రెండు లక్షల 25 వేల మంది పేదల ఆకలి తీరుస్తున్నమని తెలిపారు. నాణ్యమైన భోజనం అయిదు రూపాయలకే రుచికరంగా అందిస్తున్నామని ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన గొప్ప కార్యక్రమం ఇది అని అన్నారు. రానున్న కాలంలో ఈ రాష్ట్రంలోని 240 అన్నా క్యాంటీన్లే కాకుండా మరిన్ని 70 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమం అమలుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మనిషికి స్వచ్ఛమైన నీరు అందించాలని, పలు రకాల జబ్బులు కలుషితమైన నీరు నుంచి వస్తాయని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని కొళాయి ద్వారా అందించే అభివృద్ధి స్కీం ఏషియన్ ఇన్వెస్ట్మెంట్ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం 5350 కోట్ల కార్యక్రమం 2019 సంవత్సరం 70 శాతం కేంద్రం, 30% రాష్ట్రం వాటా ఉంటుందని, గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన కేంద్ర నిధులు నిలిచిపోయాయని,  ప్రస్తుత ముఖ్యమంత్రి ద్వారా మళ్ళీ నిధుల విడుదలకు కేంద్రంతో మాట్లాడారని తెలిపారు. అలాగే స్వచ్ఛాంధ్రపై కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ శాఖ  ద్వారా ప్రజలకు అందాల్సిన కనీస సౌకర్యాల ఏర్పాటుకు అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ, డబుల్ ఇంజన్ సర్కార్ పనితీరుతో అన్ని కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, తిరుపతి జిల్లాలోని రామాపురం డంపింగ్ యార్డ్ ను పరిశీలించుటకు మునిసిపల్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ స్వయంగా పరిశీలించుటకు వచ్చారని మొన్ననే ఢిల్లీలో వేస్ట్ మేనేజ్మెంట్ పై పరిశీలించి అధికారులతో మాట్లాడి మన రాష్ట్రంలో వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియ మరింత మెరుగ్గా చేపట్టేందుకు అవకాశాలపై పరిశీలిస్తున్నారని తెలిపారు. రామాపురం డంపింగ్ యార్డ్ నందు వేస్ట్ టు ఎనర్జీ తయారీ చెత్త నుండి సంపద సృష్టి జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య తదితర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అల్లం గోపాలరావు మృతి

**కళారంగానికి.మరియు వామాపక్షలకి తీరని లోటు**

చింతలపూడి : జూన్ 14 : అల్లం గోపాలరావు మృతి కళారంగానికి మరియు వామపక్షాలకి తీరని లోటు అని సిపిఐ  సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు అన్నారు అల్లం గోపాలరావు గారి సంతాప సభ ఆఫీసులో టీవీఎస్ రాజు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ గోపాలరావు యువజన సమాఖ్య లో పని చేశారని తర్వాత ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తూ 1983లో మక్కిన వారి గూడెంలో ప్రజానాట్యముండలి శిక్షణ శిబిరంలో తొలి పరిచయంగా ఏర్పడి గొప్ప కళాకారులు టీవీ కళాకారుడిగా చలనచిత్ర కళాకారుడుగా సినీ నటులు బ్రహ్మానందానికి పర్సనల్ సెక్రెటరీగా జీవితంలో ఒక స్థానానికి ఎదిగిన మిత్రుడు అల్లం గోపాలరావు ఈరోజు ఆకస్మికంగా మృతి చెందటం చాలా బాధాకం౦ ఆనాటి జ్ఞాపకాలు ఇంకా స్మృతి పథంలో మెదులుత౦న్నాయి .రేలారే రేలా అనే పాటతో ఆనాడు ఉర్రూతలూగించిన ప్రజా కళాకారుడు గోపాలరావు అన్నారు. ఈ సంతాప సభలో అరసం రాష్ట్ర కార్యదర్శి బి ఎన్ సాగర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు సహాయ కార్యదర్శి దొంత కృష్ణ మండల కమిటీ సభ్యులు పుల్లూరి సోమశేఖర్ ప్రజానాట్యమండలి కళాకారులు అలెగ్జాండర్ లాజరు ఎస్కే మస్తాన్ ఎస్ లెలీన్ బాబు కే ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు



## గెద్దనాపల్లి గ్రామంలోతల్లికి వందనం ఒకే కుటుంబంలో ఐదుగురు పిల్లలకు ఎకౌంట్లో జమ,పిల్లల ఇంటికి వెళ్లి వారి చదువులపైఆరాతీసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కాకినాడ(విజయ సారథి):కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలోఒకే ఇంట్లో ఐదుగురు పిల్లలకు ఒకేసారి రూ.65 వేలు తల్లికి వందనంనగదు బ్యాంకు ఖాతాలో జమ అవ్వడంతో గెద్దనాపల్లి గ్రామంలో కోనా గణేశ్వరరావు, రామ తులసీ దంపతుల కుటుంబంలో అంతులేని ఆనందం కనిపిస్తోంది. శనివారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ వారి ఇంటి వద్దకు వెళ్లి వారి పిల్లలు ధనలక్ష్మి, దినేష్, ధనుష్, రాము, లక్ష్మణ్ లను పేరుపేరునా పలకరించి వారు చదువుకుంటున్న చదువుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు తమ పిల్లల చదువుకు సాయం చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, మా ఎమ్మెల్యే అయిన మీకు కుటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని గత ప్రభుత్వంలో ఒక్కరికే అమ్మబడి వచ్చేదని ఇప్పుడు మా పిల్లలందరికీ తల్లికి వందనం రావడంతో మా పిల్లలందరినీ చక్కగా చదివించుకుని ప్రయోజకులను చేసుకుంటానని ఆమె ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు,భూపాలపట్నం ప్రసాద్, సూరిశెట్టి వెంకట శివ, బోదిరేడ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

**కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్**

**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**



కర్నూలు(విజయ సారథి):ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.

## టెక్కె మార్కెట్ యార్డులో 5 వేల మందితో యోగ నిర్వహణ

**సోమవారం ఉదయం 10:30 గంటలకు పిజిఆర్ఎస్.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**




నంద్యాల(విజయ సారథి):యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీ నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డులో 5 వేల మందితో మెగా యోగ కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16వ తేదీ సోమవారం నాడు పెద్ద ఎత్తున జరిగే యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది మొదలు కొని జిల్లా స్థాయి అధికారుల వరకు అందరూ భాగస్వాములై యోగా అభ్యాసాలు అవలంబించాలన్నారు. యోగ నిర్వహణ నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10:30 గం.లకు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈ నెల 15 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ ద్వారా గిరిజనులకు లబ్ది చేకూర్చే కార్యక్రమాల నిర్వహణ

**జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**

కర్నూలు(విజయ సారథి):ఈ నెల 15 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ ద్వారా గిరిజనులకు లబ్ది చేకూర్చే కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..శనివారం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ బెనిఫిట్ శాచురేషన్ క్యాంపుల నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 500 లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన, కనీసం 50% గిరిజన నివాసితులు కలిగిన గ్రామాలలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 15 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ ద్వారా గిరిజనులకు బెనిఫిట్ శాచురేషన్ క్యాంపులను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కర్నూలు జిల్లా లో 07 గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మంత్రాలయం మండలం లోని పరమాన్ దొడ్డి, నెరణికి, హ్వాళగుంద మండలం లోని హ్వాళగుంద,కోగిలతోట, మద్దికెర మండలం లోని పెరవలి, మద్దికెర (తూర్పు), హంపా గ్రామాల్లో ఈ పథకం అమలు జరుగుతోందని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ గ్రామాల్లో గిరిజనులకు పక్కా గృహాలు, రోడ్లు, జల జీవన మిషన్ ద్వారా నీటి సరఫరా, ఆధార్ కార్డ్ లు, రేషన్ కార్డులు, ఆయుష్మాన్ కార్డులు,కాస్ట్ సర్టిఫికెట్లు, పెన్షన్లు, గ్యాస్ కనెక్షన్లు, కిసాన్ క్రెడిట్ కార్డ్స్, ముద్ర లోన్స్, పీఎం విశ్వకర్మ తదితర అన్ని ప్రయోజనాలు అందేలా చూడాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

## తల్లికి వందరం అందించి మాటనిలువుకున్న చంద్రబాబు, లోకేష్ లకు వందనం, అభివందనం

**జిల్లా టిడిపి అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి**



కర్నూలు(విజయ సారథి):తెలుగుదేశంపార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విధ్యాశాఖా మాత్యులు నారా లోకేష్ గత సార్వత్రిక ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించారనీ, అధికారంలోకి రాగానే వాటిని అమలు చేస్తూ ప్రజల కిచ్చిన మాటనిలుపుకున్నారనీ అందుకు వారికి కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ తరుపు తెలుగుదేశంపార్టీ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం వారు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు ఇతర నాయకులతో కలిసి పత్రికల వారితో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం తల్లికి వందరం కింద ప్రతి తల్లికి తన సంతానంలో ఎంతమందిని చదివిస్తుంటే అంతమంది పిల్లలకి ఒక్కొక్కరికి రూ. 13వేలు చొప్పున వారి భ్యాంక్ కాతాలో జమచేసి ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చుకున్నారనీ, అయితే వై.యస్.ఆర్.సి.పి. నాయకులు మాత్రం ఇది జీర్ణించుకోలేక ర్యాగించేసినట్లు తల్లికి వందనం మీకు వచ్చిందా ! మీకు వచ్చిందా! అంటూ విధ్యార్థుల తల్లిదండ్రులను అవహేలనగా ప్రశ్నిస్తు వారి అసూయను వెళ్లగక్కుతున్నారనీ అన్నారు. వై.సి.పి. వారు నిజాలు తెలుసుకోవాలనుకుంటే 23వ తేదీ నుండి మా వెంట రండి ఇంటింటికి వెళదాము తల్లికి వందనం కింద ఎవరికి ఎంత వచ్చిందీ విధ్యార్థుల తల్లిదండ్రులే మీకు చెపుతారనీ సవాల్ చేశారు.ఇటీవల జగన్ పొగాకు రైతుల గురించి కపట ప్రేమను ప్రదర్శించారనీ, పొగాకు ధర ప్రపంచ మార్కెట్కు అనుగుణంగా నిర్ణయించబడుతుందనీ, దానికి కొంత రాయితీని రాష్ట్ర ప్రభుత్వం కలిపి ఇస్తుందన్న విషయం కూడా జగన్కు తెలియకపోవడం విడ్డూరంగా ఉందనీ అన్నారు. దీనిని అసరాగా చేసుకొని రౌడీమూకలను వెంటబెట్టుకొని వచ్చి మహిళలపై రాళ్లు వేయించారు అది జగన్ నైజమనీ వారు పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు గారు ఒక విజన్ తో ముందుకు వెల్తున్నారనీ, ఇందులో భాగంగా రాయలసీమను, ముఖ్యంగా కర్నూలు జిల్లాను అభివృద్ధి పథంలో పయనింపచేస్తున్నారనీ గుర్తుచేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, తనకున్న పాలనానుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథం వైపుకు నడిపిస్తున్నారనీ, పోలవరం, అమరావతి నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తిచేసేందుకు కృషిచేస్తున్నారనీ తెలియజేశారు. తల్లికి వందనం అమలుతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ 80% హామీలను ఇప్పటికే అమలు చేసి ప్రజల మద్దతుతో ముందుకు వెల్తుంటే వై.సి.పి. నాయకులు జీర్ణించుకోలేక తమ కున్న అబద్దపు ప్రచార సాధనాల ద్వారా ప్రభుత్వంపై విషంచిమ్ముతూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారనీ, ప్రజలు గమనించాలనీ వారు ప్రజలకు విజ్ఞప్తిచేశారు. గతంలో వై.సి.పి. వారు ఆదికార మదంతో చేసిన పాపాలకు ప్రజలు శిక్షవేశారు 11 సీట్లు ఇచ్చారు. అయినా వారు ఇంకా బ్రమలో ఉన్నారనీ తామే తిరిగి అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారనీ, ఇక ప్రజలు తమను విశ్వసించరనీ గ్రహించి జగన్రెడ్డి దాడులకు కుట్రలు చేస్తున్నారనీ, వారి కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పుల్లయ్య చౌదరి, కె. మహేష్ గౌడ్, సత్రం రామక్రిష్ణుడు, డి. జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం, కూటమి ప్రభుత్వం ఏడాది పాలన విజయోత్సవ కార్యక్రమము.



కర్నూలు(విజయ సారథి):కర్నూలు జిల్లా టి.యన్.టి.యు.సి. ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా టి. యన్.టి.యు.సి. జిల్లా అధ్యక్షులు వై. నర్సింహులు అధ్యక్షతసహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర టి. యన్.టి.యు.సి. ప్రధానకార్యదర్శి యం. అశోక్ కుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకురాలు డా., సి. అరుణకుమారి హాజరయ్యారు.విజయోత్సవానికి చిహ్నంగా కేక్ కట్చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి.యన్.టి.యుసి. రాష్ట్ర ప్రధానకార్యదర్శి యం. అశోక్ కుమార్, రాష్ట్ర మహిళా నాయకురాలు డా.. సి అరుణకుమారి లు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో దుర్మార్గమైన జగన్ పాలనకు చరమగీతం పాడి జూన్ 12 2025 నాటికి సంవత్సర పూర్తి అయినదనీ, ఈ రాష్ట్రానికి మంచి భవిష్యత్ కోసం ఏడాది క్రితం విజన్ కలిగినటువంటి నారా చంద్రబాబునాయుడుకి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారనీ, వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా ముఖ్యమంత్రి అను క్షణం పాటుపడుతూ అనుక్షణం రాష్ట్ర అభివృద్ధికై పాటుపడుతున్నారనీ, ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారనీ, ఇందులో భాగంగా నారా చంద్రబాబునాయుడు గత జగన్ ప్రభుత్వంలో బి.సి.లకు రిజర్వేషన్లు 24% తగ్గిస్తే తిరిగి 33 % పెంచి వారికి మరింత ఎక్కువ మందికి లబ్దిచేకూరేలా రిజర్వేషన్లు పెంచారు. జగన్ ప్రభుత్వం బి.సి.ల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించింది. అయితే నారా చంద్రబాబునాయుడు బి.సి. కార్పోరేషన్ నిధులను బి.సి.లకోసమే ఉపయోగించేలా చర్యలు చేపట్టారు. బి.సి.,ల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొని రావడం కోసం చంద్రబాబు కూటమి ప్రభుత్వం కృషిచేస్తుంది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం బనవాసిలో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటుచేనేత వస్త్రాలపై జి.యస్.టి. రద్దు, పవర్ లూమ్స్కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్కు 200 యూనిట్లు ఉచిత విధ్యుత్, ఇటీవల బడ్జెట్లో బి.సి.ల కోసం రూ.47.456 నాయి బ్రాణులకు వేతనాలు రూ.25 వేలకు పెంపు గీత కార్మికులకు 10% మద్యం షాపుల కేటాయింపు కారుల కోసం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు. మత్యకారుల ఉపాదిని దెబ్బతీసే217 జి.ఓ ను రద్దు చేయడం, మత్స్యకారుల సేవలో పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని ఇప్పటికే రూ. 259 కోట్లు అందజేయడం సోలార్ విద్యత్ పథకంలో బి.సి.లకు 3 కిలో వాట్లకు గాను మొత్తం రూ. 95 వేల సబ్సిడీ, అందజేయడం వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందనీ వివరించారు. హంద్రీ నీవా విస్తరణకు ఒకే ఏడాదిలో రూ. 3,800 కోట్లు ఖర్చు తల్లికి వందనం కింద మొత్తం 67, 27, 164మంది విధ్యార్థుల తల్లుల కాతలో మొత్తం రూ.8,743 లు వారి భ్యాంక్ కాతలో జమ చేయడమైనదని వివరించారు. కార్యక్రమంలో టి. యన్.టి.యు.సి. నాయకులు సోమశేఖర్ గౌడ్, శ్రీనివాసులు, రామక్రిష్ణ, రమణ. చెన్నకేశవులు, రామక్రిష్ణబాబు, దివాకర్, దస్తగిరి, షాషా, మొదలగు వారు పాల్గొన్నారు.

## జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తాం...

**పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్..**




కర్నూలు(విజయ సారథి):రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జిల్లా కు పరిశ్రమలు తీసుకుని రావడానికి, విధ్యాభివృద్ధికి చాలా కృషి చేస్తున్నదని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.శనివారం ఉదయం కర్నూలు పట్టణ ఉస్మానియా కాలేజీ ఆవరణలో నిర్మించిన రాష్ట్రీయ ఉచ్ఛతర శిక్ష అభియాన్ ( రూసా ) ఆధ్వర్యంలో ఒక కోటి రూపాయలతో నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీజీ. భరత్. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు ,మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... ఉస్మానియా కళాశాల పూర్వపు విద్యార్థి అయిన నేను రాష్ట్ర మంత్రిగా రూసా నిర్మించిన అదనపు తరగతుల భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉ ందని తెలిపారు. కళాశాలలోని సిబ్బంది అందరితోనూ నాకు పరిచయాలు ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో చదువుకున్న వారిలో చాలామంది విదేశాల్లో స్థిరపడ్డారని , రాజకీయాల్లో కూడా బాగానే రాణిస్తున్నారని తెలిపారు. ఈ కళాశాలలో మంచి అనుభవం ఉన్న సిబ్బంది ఉన్నారని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజును ఉద్దేశించి లెక్చరర్ గా అనుభవం ఉన్న మీరు ఈ కాలేజీ విద్యార్థులకు లెక్చరర్ గా మరియు మెంబర్ ఆఫ్ పార్లమెంట్ గా ఉన్న మీ అనుభవాన్ని విద్యార్థులతో పంచుకోవాలని మంత్రి కోరారు .2018 వ సంవత్సరం లో మొదలుపెట్టిన ఈ భవనాలను రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కాలంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణ పనులని కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు .గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరగలేదని తెలియజేశారు. జిల్లాలో పరిశ్రమలను తీసుకుని వచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత మంత్రిగా నేను తీసుకుంటున్నానని , కావున విద్యార్థులు మీరు చదివిన , చదువుతున్న డిగ్రీలతో పాటు అదనంగా ఉద్యోగం సాధించటానికి అవసరమైన విజ్ఞానాన్ని సమపార్జించు కోవాలని కోరారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు విద్యార్థుల సంక్షేమం కొరకు చాలా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా విద్యార్థులకు మేలు చేసే కార్యక్రమాలు నిర్ణయాలు తీసుకుంటూ ఉండదని తెలిపారు.స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కళాశాలలో వాకింగ్ ట్రాక్ నిర్మించే చర్యలు తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. కర్నూలు పాతబస్తీలో రోడ్లు ఇరుకుగా ఉన్నాయని కావున స్థానిక ప్రజలు రోడ్లు వెడల్పు చేయటానికి సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రూసా నిధులతో అదనపు తరగతుల నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కర్నూలు పర్యటనకు వచ్చినప్పుడు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ స్థలాలను చూపించి వాటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే చర్యలు తీసుకోవాలని కోరామని తెలియజేశారు. ఉస్మానియా కాలేజీ తో నాకు చాలా అనుబంధం ఉన్నదని ఎంపీ తెలుపుతూ తాను 1994- 96 సంవత్సరాల లో ఎంఎస్సీ, బీఈడీ పరీక్షలు ఈ కళాశాలలోనే రాయడం జరిగిందని తెలియజేశారు .ఈ కళాశాల విద్యార్థి ఆయన మంత్రి భరత్ ఈ కళాశాల లో అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు ఉ స్మానియా కాలేజీ లో వాకింగ్ ట్రాక్ కు చర్యలు తీసుకుంటామని అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా రోడ్ల వెడల్పు చేసే కార్యక్రమాలు చేపడతామని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్లు మాట్లాడుతూ... 1992 బ్యాచ్ ఉ స్మానియా కాలేజీ విద్యార్థి అయిన టీజీ భరత్ మంత్రిగా కళాశాలకు రావడం అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మరియు ఎంపీ బస్తిపాటి నాగరాజును ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు , మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , కాలేజీ ప్రిన్సిపల్ ఎస్ ఎస్ ముజామిల్, సెక్రటరీ మరియు కరస్పాండెంట్ శ్రీమతి ఆజ్రా జావేద్, రూస ఇంచార్జ్ డాక్టర్ ఎస్. గజని, కార్పొరేటర్ పరమేష్ , కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కోడుమూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అనంతరత్నమ్ మాదిగ ఆధ్వర్యంలో కోడుమూరు నియోజకవర్గంలోని బెలగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా భైరపోవు సుంకన్న నియామకం

కర్నూలు(విజయ సారథి): బెలగల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా బైరపోవు సుంకన్నను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా అనంతరత్నమ్ మాదిగ నియమ క పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంత రత్నమ్ మాదిగ మాట్లాడుతూ రాష్ట్రం మన జిల్లా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే రాహుల్ గాంధీ నాయకత్వంలో ఏపీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి గారి నాయకత్వంలో ప్రతి ఒక్కరం సైనికుల వలె పోరాడాలని మాట్లాడారు. ఈ సందర్భంగా భైరపోగు సుంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నన్ను గుర్తించి బెలగల్ మండలానికి అధ్యక్షులుగా నియమించినందుకు



ధన్యవాదాలు తెలియ చేశారు. మండలంలో ప్రతి ఒక్కరిని కలుపుకొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎం ఖాద్రి పాషా, మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి ఎన్ సుంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జాన్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com